ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

29.5.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 338 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Karimnagar Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## కేసీఆర్‌తో మరోమారు హరీష్‌రావు భేటీ

- కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు
- కమిషన్ నోటీసులపై సుదీర్ఘంగా చర్చ


02

## హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

- సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం
- తాత్కాలిక చీఫ్ జస్టిస్ కలకత్తా హైకోర్టుకు బదిలీ



02



## గులాంనబీ ఆజాద్‌కు అస్వస్థత

- రియాజ్ ఆస్పత్రిలో చికిత్స

02



# తరగతి గదుల్లోనే దేశభవిష్యత్

## విద్యార్థుల జీవితాలతో బీఆర్ఎస్ ఆడుకున్నది

- నిరుద్యోగులు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసింది
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లోనే 55 వేల జాబ్స్‌ఇచ్చాం
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు..
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతుల ప్రదానం

సమ సమాజ సాధనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ హయాంలో మెరుగైన విద్య అందిస్తున్నామన్నారు సీఎం రేవంత్. గత ప్రభుత్వం దళిత, యాదవ పిల్లలను విద్యకు దూరం చేసిందని విమర్శించా రు. దళితులు చెప్పులు కుట్టుకో వాలా?, యాదవులు గొర్రెలు కాసుకోవాలా? అని ప్రశ్నించారు. ఎవరైనా బాగా చదవుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు సీఎం రేవంత్.

**హైదరాబాద్, మే 28:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో

మిగతా 2 లో

## రైతులకు కేంద్రం శుభవార్త

- వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు
- వరిపై రూ.69 పెంచుతూ నిర్ణయం



**న్యూఢిల్లీ, మే 28:** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను రూ.69కు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర రూ.2,369కు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం రూ.2.70 లక్షల కోట్లు కేటాయించింది. అంతేకాదు.. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు

మిగతా 2 లో



## ఎన్డీఎస్ఏ నివేదికపై కేటీఆర్ ఫైర్

- అది ఎన్డీఏ నివేదిక అంటూ విమర్శలు
- కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు

03

## పంటనష్టపోయిన రైతులకు ఊరట

పరిహారాన్ని ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం



02

## 2న ఆర్‌వైవీ మంజూరు పత్రాలు అందించాలి



- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ల వీసీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

02



## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి క్లాస్

03

## గురుకుల పిల్లలు బాత్రూంలు కడగాలా?

- డిగ్నిటీ ఆఫ్ లేబరా? శ్రమ దోపిడీనా?
- ఐపీఎస్‌అధికారిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- ఐపీఎస్ వర్సిటీకి కవిత సూటి ప్రశ్న



03



## 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

- భద్రాద్రి కొత్తగూడెంలో 9మంది అరెస్టు
- 8.30 క్వింటాళ్ల గంజాయి స్వాధీనం

02

## మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

03



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# కేసీఆర్‌తో మరోమారు హరీష్ భేటీ



**గజ్వేల్, మే 28:** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు సమాచారం. విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

# బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం

**విశాఖపట్నం, మే 28:** బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

# హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్



**హైదరాబాద్, మే 28:** తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# అస్వస్థతకు గురైన గులాంనబీ ఆజాద్



**న్యూఢిల్లీ, మే 28:** విదేశీ పర్యటనలో ఉన్న కేంద్రమాజీమంత్రి గులాంనబీ ఆజాద్ అస్వస్థతకు గురయ్యారు. ఆయన బహ్రెయిన్‌లో అస్వస్థతకు గురికాగా రియాజ్‌ని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నరు. పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు భారత్ సిద్ధమైంది. ఈ మేరకు అన్ని పార్టీల నుంచి ఎంపిలను ఎంపిక చేసి.. విదేశీ పర్యటనకు పంపించింది. అయితే ఈ బృందం సభ్యుల్లో ఒకరైన జమ్ముకశ్మీర్ మాజీ సిఎం, డెమోక్రటిక్ ప్రోగ్రెసీవ్ ఆజాద్ పార్టీ చీఫ్, మాజీ ఎంపి గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. అయితే ఆయన బహ్రెయిన్ పర్యటనలో అస్వస్థతకి గురయ్యారు. ఈ విషయాన్ని ఈ బృందానికి నేతృత్వం వహిస్తున్న బిజెపి ఎంపి బైజయంత్ పాండా ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆజాద్ ప్రస్తుతం రియాజ్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని పేర్కొన్నారు. ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని.. కొన్ని టెస్టులు చేయాల్సి ఉందని తెలిపారు. సౌదీ పర్యటనలో ఉండగా.. ఆయన అనారోగ్యానికి గురి కావడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇప్పటివరకూ ఆయన సహకారంతో బహ్రెయిన్, కువైట్‌లో పర్యటనలు విజయవంతంగా జరిగాయని.. అల్జీరియా పర్యటనలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు.

# 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం, మే 28:** తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాభాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో రూ.4 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తరగతి గదుల్లోనే దేశభవిష్యత్

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని



తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్సలర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# రైతులకు కేంద్రం శుభవార్త

మొదటి పేజీ తరువాయి

సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు- ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు- కేటాయిస్తున్నట్లు- తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు- అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది. వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధ(ఃఃూ) కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328; సజ్జలు రూ.150; రాగులు రూ.596; మొక్కజొన్న రూ.175; కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400; వేరుశెనగ రూ.480; పొద్దుతిరుగుడు రూ.441; సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

# పంటనష్టపోయిన రైతులకు ఊరట

**హైదరాబాద్, మే 28:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగండ్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

# 2న ఆర్‌వైవీ మంజూరు పత్రాలు అందించాలి

## జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ల వీసీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 28:** రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా




ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు- రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# 12 లక్షలు లంచం డిమాండ్

## ఆర్‌ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి



**రంగారెడ్డి, మే 28:** లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్‌ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమోదు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్‌ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్‌ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
29 మే 2025


# ఎన్డీఎస్ఏ నివేదికపై కేటీఆర్ ఫైర్

- అది ఎన్డీఏ నివేదిక అంటూ విమర్శలు
- కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు



**హైదరాబాద్, మే 28:** మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్అండ్‌టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్అండ్‌టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్అండ్‌టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ–వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు–కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని రేవంత్, ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్–బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు– కాంగ్రెస్–బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# గురుకుల పిల్లలు బాత్రూంలు కడగాలా?

- డిగ్నిటీ ఆఫ్ లేబరా? శ్రమ దోపిడీనా?
- ఐఏఎస్అధికారిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- ఐఏఎస్ వర్షిణికి కవిత సూటి ప్రశ్న



**హైదరాబాద్, మే 28:** రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మే నెల నుంచి స్వీపింగ్, శానిటేషన్ కార్మికులను తొలగించి ఆ పనులను విద్యార్థులపైనే మోపడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. విద్యార్థులే ఆ పనులు చేయాలంటూ సీనియర్ ఐఏఎస్, ఎస్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి వ్యాఖ్యానించటం సరైంది కాదన్నారు. టాయిలెట్లను వీరు క్లీన్ చేయగలరా? అని ట్విట్టర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల చేత టాయిలెట్లు శుభ్రం చేయించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఐఏఎస్ అధికారిణి అలుగు వర్షిణి చేసిన వ్యాఖ్యలు అంటూ ప్రచారంలో ఉన్న ఆడియో క్లిప్‌ను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ.. సదరు అధికారి తీరుపై కవిత తీవ్రంగా ఫైరయ్యారు. 'బోర్డు తుడవడం.. టాయిలెట్ కడగడం కాదు.. మీ పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను క్లీన్ చేయగలరా? అది కూడా రెగ్యులర్‌గా?' అని ఐఏఎస్ అలుగు వర్షిణిని సూటిగా ప్రశ్నించారు. విద్యార్థులు ఇలాంటి పనులు చేయాల్సిందేనని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గమన్నారు. ఈ వివక్ష నుంచి తప్పించడానికే ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేశారని, కానీ ఇప్పుడు డిగ్నిటీ ఆఫ్ లేబర్ పేరుతో విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగించడం కుల వివక్ష, శ్రమ దోపిడీ అవుతుందని కవిత ఆరోపించారు. శ్రమను గౌరవించడం నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరని చెప్పారు. గురుకుల పాఠశాలల్లో మొత్తంగా శానిటేషన్ వర్కర్లను తొలగించి, ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని అన్నారు. 'స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారు. వీరు టాయిలెట్లు, తరగతి గదులు శుభ్రం చేసేవారు. ఈ సంవత్సరం మే నెల నుండి ఈ పద్ధతి కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించినందున పిల్లలే టాయిలెట్లు, గదులు మాత్రమే కాకుండా పాఠశాల హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా రెగ్యులర్‌గా చేసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యా సంస్థలలో అసిస్టెంట్ కేర్ టేకర్లను తొలగించి వారు చేసే వార్డెన్ పనులను పిల్లలతో చేయించాలని చెప్తున్నారు. డిగ్నిటీ ఆఫ్ లేబర్‌నేర్పడం వేరు, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేరు. అని అన్నారు.



# ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ నివాళి

## ఘాట్ వద్ద పలువురు శ్రద్ధాంజలి

**హైదరాబాద్, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు నివాళి అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ప్రముఖుల రాక సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి రామకృష్ణ, సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి నివాళి అర్పించారు. నందమూరి అభిమానులు, తెదేపా నేతలు అక్కడికి తరలివచ్చారు. తండ్రికి నివాళి సందర్భంగా తనయుడు రామకృష్ణ ఉద్వేగానికి లోనయ్యారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద మాజీ టిడిపి నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ ఖ్యాతి గడించిన ఏకైక తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేస్తామన్నారు. రాజకీయాల్లో, సినిమాల్లో ఆయనకు తారాస్థాయిలో అభిమానులున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన అభిమానులు, తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ అంటే ఓ ప్రభంజనం అని.. ఆయనో సంచలనం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలుగు దేశం పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో తెలుగు వారి సత్తా చాటిన రాజకీయ యోధుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత కాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచిపోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.




# ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా : మోడీ నివాళి

**న్యూఢిల్లీ, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.


# మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

## దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, మే 28:** మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు–ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు– రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు–గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

# బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల

**బాసర,మే 28 :** ఆర్జీయూకేటీ– బాసర, మహబూబ్ నగర్ సెంటర్‌లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద విద్యార్థులు పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. నోటిఫికేషన్ వివరాలు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. ఆర్ జి యు కే టి. ఏసి. ఇన్ వెబ్ సైట్ ను సందర్శించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో




ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

## బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి క్లాస్



**హైదరాబాద్, మే 28:** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు– ప్రెస్ మీట్లు– పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు– పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు– అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హుందాగా ప్రవర్తించాలని సూచించారు.బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు– ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# 30 ఏళ్ల పోరాటానికి గుర్తింపు

## పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం ● మందకృష్ణ మాదిగా వెల్లడి



**హైదరాబాద్, మే 28:** వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయిందన్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు. వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొదలైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటు–ంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

# లక్ష్మీనరసింహుడి దయతోనే ఇంతగా ఎదిగా

## ఆలయ పునఃప్రతిష్ఠలో పాల్గొన్న భట్టి



**ఖమ్మం, మే 28:** ఖమ్మంజిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పున:ప్రతిష్ఠ మహోత్సవం అభివృద్ధి పనులకు డిప్యూటీ–సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ. 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను కేటాయించారు. పున:ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం డిప్యూటీ– సీఎం భట్టి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉందన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా అని, స్వామి వారి ఆశీస్సులతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని చెప్పారు. దశాబ్దాలుగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా. రూ. 4 కోట్ల 74 లక్షల రూపాయలు దేవాలయ అభివృద్ధి కి కేటాయించాము. మీరందరూ గెలిపిస్తేనే నేను ఉప

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

## భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు

## పాలకులు చిత్తశుద్ధి లోపంతో ప్రజలకు అవస్థలు



ముంబై, మే 28: ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి-కై-నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం. ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి. ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద్రప్రభుత్వ ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా గతంలో వెళ్లిపోయేవి. నగరాలు, పట్టణాల విస్తరణ, అక్రమార్కుల కబ్జాలు, వాటికి పాలకుల ప్రోత్సాహం... ఇవన్నీ నీటి ప్రవాహానికి ఎక్కడికక్కడ అడ్డంకులుగా వున్నాయి. గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు కూడా ఇలాంటివే. ప్రకృతి వైపరీత్యాల నష్టాల తీవ్రతకు పాలకుల విధాన వైఫల్యమే ప్రధాన కారణం.

## సంపాదకీయం



# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్దిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానంలో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమధనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందిం చింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా, యావద్దేశా నికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. అప్పుడే కొన్ని సమస్యలయినా తీరుతాయి. రైతులకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, కూలీల సమస్యను అధిగమించడం కూడా ముఖ్యం.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

## కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే

## ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు



**హైదరాబాద్, మే 28:** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసిని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకి రాకున్నా నస్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు- పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వాములను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక పక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# కలియుగంలో భగవన్నామస్మరణమే



**తిరుమల, మే 28:** కలియుగంలో భక్తి పారాయణం అన్నది భగవంతుడి కృప పొందడానికి ఉన్న ఏకైక మార్గం. తపస్సులు ఆచరించి భగవంతుడిని సాధించడానికి ఈ కలికాలంలో అసాధ్యం. నామస్మరణ ద్వారా అనుభూతి కలుగుతుంది. అది అనుభవించిన వారికే దాని మాధుర్యం తెలుస్తుంది. భగవన్నామ స్మరణ ఒక్కటే వారికి మోక్షదాయకమని వేదపురాణాలు చెబుతున్నాయి. సప్త వ్యసన పరులైనా చనిపోయేముందు రామనామ జపం చేస్తారు. నారాయణుడి పేరును తులస్తారు. నారాయణ నామం పదేపదే ఉచ్ఛరించడం వల్ల నేరుగా వైకుంఠానికి చేరుకుంటామన్న భావన కారణంగా ఇలా చేస్తారు.అందుకే భగవంతుడు స్మరణతోనే సాక్షాత్కరించే యుగం ఇది. కలియుగంలో కేవలం మనస్సును లగ్నం చేసి స్మరించాలి. భగవంతుణ్ని చేరడానికి నామస్మరణే సులభమైన భక్తి మార్గమని మన పూర్వీకులు, మునులు సూచించారు. శ్వాస, ధ్యాసలను ఆ పరమాత్ముని నామ జపం మీదే ఉంచి ఆయన్ని చేరడానికి ప్రయత్నించాలి. భజనలు, పారాయణాలు, పూజలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ప్రముఖ వాగ్గేయకారులంతా భగవంతుడి నామస్మరణలో తమదైన స్తోత్రాలు చేశారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు లాంటి వారంతా భగవంతుడిని ప్రేమతో ఆరాధించారు.నామస్మరణలు, భజనలు, ఆరాధనలు కేవలం భక్తిని మాత్రమే కాకుండా మనిషిలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి. అనిర్వచనీయమైనా ఆత్మానందాన్ని ఇస్తాయి. మానసిక ఉల్లాసానికి కారణ మవుతాయి. ఆశావహదృక్పథం, ప్రేమతత్వం పెరుగుతంది. ఈ జీవితంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి దగ్గరి దారి అని మహర్షులెందరో చాటిచెప్పారు. భగవంతుని అనుగ్రహం పొందడానికి, ఆయన ప్రేమను పొందడానికి ప్రేరణ భక్తి ఒక్కటే. భగవానుని ఆశీస్సులతో నిత్యజీవితంలో ఎదురయ్యే కష్టనష్టాల నుంచి ఉపశమనం పొందడానికి కూడా ప్రేరణ ఇస్తాయి. ఉన్నంతలో సంతృప్తిగా, సంతోషంగా, జీవన విధానాన్ని తీర్చిదిద్దుకునేందుకు ఆధ్యాత్మికత అన్నది దోహపడుతుంది. అంతెందుకు మనమంతా సన్మార్గంలో పయనించాలన్న బలమైన భావన, విశ్వాసం ఏర్పడుతాయి. వేదాంతపరమైన అంశాలను, గురువుల బోధనను, మత గ్రంథాలలో ప్రస్తావించిన విషయాలను కొంత వరకైనా అవగాహన చేసుకొని ఆచరణ చేయడం మంచింది. అయితే ఆచరణలో పెట్టకుండా ఎన్ని ప్రబోధాలు విన్నా, ఎన్ని గ్రంథాలు పారాయణం చేసినా ప్రయోజనం ఉండదు. మన రామాయణ, భారత, భాగవతాది గ్రంథాల్లో వచ్చే కథలన్నీ ఇలాంటి స్ఫూర్తిని రగిలిస్తాయి. పురాణాలు, ప్రబంధాలు ప్రబోధించిన ధర్మాలను, జీవన విధానాలను ఆచరణలో పెట్టుకుని,భక్తిభావనలో ముందుకు సాగితే జీవితం సుఖమయం కాగలదు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
29 మే 2025


# వన మహోత్సవాన్ని పకడ్బందీగా చేపట్టాలి

**• కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**నేటి సాక్షి ఆసిఫాబాద్ :** పర్యావరణ సమతుల్యాన్ని కాపాడుతూ భావితరాలకు సహజ వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం-2025 కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఎ. ఎస్. పి. చిత్తరంజన్ లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు శాఖల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఈ సంవత్సరం జిల్లాకు 51 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, కేటాయించిన ప్రకారంగా ఆయా శాఖల అధికారులు 100 శాతం మొక్కలు నాటి రక్షించాలని తెలిపారు. ఈసారి రుతుపవనాలు 15 రోజుల ముందే రావడంతో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని, ఈ నేపథ్యంలో అధికారులు తమ శాఖల ఆధ్వర్యంలో అనువైన స్థలాలను గుర్తించి ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలు త్రవ్వించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. అధిక భాగం గ్రామీణ అభివృద్ధి శాఖ, అటవీ శాఖకు కేటాయించడం జరిగిందని, ప్రతి ఇంటింటికి యజమానులు అడిగిన మొక్కలను అందించాలని, పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అధికార యంత్రం సిద్ధంగా ఉండాలని, నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలని తెలిపారు. రహదారులకు ఇరువైపులా ఖాళీ ప్రదేశాలలో, కాలువలు, చెరువుగట్లపై మొక్కలు నాటేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలో 100 శాతం మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, పంచాయితీరాజ్, నీటిపారుదల శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి, వన్యప్రాణుల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం



**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**నేటి సాక్షి ఆసిఫాబాద్ :** జిల్లాలో అడవితో పాటు వన్యప్రాణుల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ డివిజన్ ఎ. ఎస్. పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అటవీ రక్షణ కమిటీ సమావేశానికి హాజరై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సింగరేణి, విద్యుత్, అటవీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అడవిని, అడవిలోని వన్యప్రాణులను రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. జిల్లా భూభాగంలో 56 శాతం అడవి ఉందని, అటవీ ప్రాంతంలో భూమి ఆక్రమణ జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అటవీ ప్రాంతంలో వేటగాళ్లు విద్యుత్ తీగలను అమర్చి వన్యప్రాణులను హతమారుస్తున్నారని, ఈ చర్య వల్ల అమాయకులైన వ్యవసాయ రైతులు, కూలీలు విద్యుత్ తీగలకు తగిలి ప్రాణాలు కోల్పోతున్నారని, అడవి గుండా వెళ్తున్న విద్యుత్ తీగలను రోడ్డు పక్కనుండి వెళ్లే లాగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా సౌర గిరి జల శక్తి పథకం ద్వారా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములలో, సాగు భూములలో బోరు బావులు వేసి సౌర విద్యుత్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మారుమూల గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానించేందుకు రహదారులు, కల్వర్టుల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మారుమూల ప్రాంతాలకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ద్వారా గ్రామాల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అటవీ, రెవెన్యూ సరిహద్దు వివాదాలకు త్వరలోనే పరిష్కారం చూపేందుకు ఇరు శాఖల అధికారుల సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి శేషరావు, సింగరేణి సంస్థ గోలేటి జనరల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ ప్రభాకర్, ఎఫ్ ఆర్ ఓ లు, రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**నేటి సాక్షి ఆదిలాబాద్ :** వన మహోత్సవం కార్యక్రమాన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్‌తో కలిసి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని 2025 జూన్ మొదటి వారంలో ప్రచార రీతిలో సామూహిక చెట్ల పెంపకం చేపట్టాలని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు టిజిఎఫ్ఎంఐఎస్ వెబ్‌సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలన్నారు. అనంతరం ఇందిరా సౌర గిరి జల వికాసం, పిఎంజన్‌మన్, జెజియుఏపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ వినోద్ కుమార్, ఆయా శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ తహసీల్దార్ బదిలీ



**నేటి సాక్షి బెజ్జూర్ :** మండల తహసీల్దార్ గా విధులు నిర్వహించిన ఎన్ భూమేశ్వర్ ను మంగళవారం కెరమెరి తహసీల్దార్ గా బదిలీ చేస్తూ కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉత్తర్వులు జారీ చేశారు. 16 నెలలుగా బెజ్జూర్ మండల ప్రజకు విశేష సేవలు అందించిన ఆయన బదిలీపై కెరమెరి వెళ్తున్నట్లుగా పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల బదిలీలో భాగంగా బెజ్జూర్ కు బదిలీ కాగా నేడు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో కెరమేరి తాసిల్దారుగా వెళ్లడం జరుగుతుందన్నారు.



# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ :** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ డివిజన్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావులతో కలిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీన నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ భవనాన్ని విద్యుత్ దీప కాంతులతో సుందరీకరించాలని, చిల్డ్రన్ పార్క్ లో గల అమరవీరుల స్థూపాన్ని ముస్తాబు చేయాలని, వేదికను పూలతో అలంకరించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. వేడుకల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, పారిశుద్ధ్యం, ప్రముఖులు, ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు పనులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను వేడుకలకు ఒక రోజు ముందే విద్యుత్ కాంతులతో ముస్తాబు చేయాలని తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో వేడుకల నిర్వహణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసి బీజేపీ నాయకులు



**నేటి సాక్షి తాండూర్:** తాండూర్ తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జ్యోత్స్నను బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దూడపాక భారత్, జిల్లా ఉపాధ్యక్షులు పుల్గం తిరుపతి, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, యంగార్ తుకారాం, రామగౌని మహీధర్ గౌడ్, సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, నాయకులు ఆవుల చందు,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



**నేటి సాక్షి తాండూర్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎన్ఎస్ యూఐ జనరల్ సెక్రెటరీ పుప్పాల కోహిల్ పటేల్ అన్నారు. బుధవారం తాండూర్ మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ గ్రౌండ్ లో అండర్ 18 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. అనంతరం తొలి బాల్‌ను బ్యాట్‌తో ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ తాండూర్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్, బెల్లంపల్లి నియోజకవర్గ యువజన యూత్ అధ్యక్షుడు సన్నీ బాబు, తాండూర్ మండల్ యూత్ అధ్యక్షుడు పెట్టెం విష్ణు కళ్యాణ్,జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ ఆదర్శ్ వర్ధన్,సింగరావు శ్రీధర్, శంకర్, మైదం అనిల్, ఆసీఫ్, రఘు, రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సునీల్ ఎన్నిక



**నేటి సాక్షి బెల్లంపల్లి:** మాదిగ హక్కుల దండోర సభ్యులు కాంపెల్లి రాజం మాదిగను బుధవారం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ బుధవారం నియమక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా కాంపెల్లి రాజం మాదిగ మాట్లాడుతూ తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా ఎన్నుకున్నందుకు రేగుంట సునీల్ మాదిగకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ హక్కుల కోసం నిరంతర పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కడారి రమేష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నటారి కిరణ్ మాదిగ, నియోజకవర్గ ఇంచార్జి రాజలింగు మాదిగ, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఎన్టీఆర్ జయంతి




**నేటి సాక్షి బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణ టీడీపీ అనుబంధ కార్మిక సంఘం టీఎన్టీయూసీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మణిరామ్‌సింగ్ ఎన్టీఆర్‌చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, రమేష్, తాండూరు అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు గంగాధర్ గౌడ్, జిల్లా నాయకులు ఓ జీవరత్నం, ఎస్.కె అస్గర్ బాషా, ఎండి యాసీన్, ఎం రాజయ్య, పుల్లూరి భూషణ్, బి సత్యనారాయణ, మాదాసి గోపాల్, పి రాములు, తివారి, గైని తిరుపతి పాల్గొన్నారు.

## కొత్త తహసీల్దార్‌బాధ్యతల స్వీకరణ



**నేటి సాక్షి సిర్పూర్(టీ):** సిర్పూర్(టీ) కొత్త తహసీల్దార్‌గా ఎండీ రహీముద్దీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కామరెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో పని చేసి, బదిలీపై ఇక్కడి వచ్చారు. ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.



# ఏడేడూ దారుల్లో ఎర్రాని దారుల్లో..

"అడవి..ఎర్రని పువ్వుల్ని పూస్తుంది.! అలాగే నెత్తుటిమరకల కాయాల్ని కూడా కాస్తుంది.! దండకారణ్యంలోని ఏ చెట్టు దులిపిన గాయలే రాలుతాయేమో..? ఏ చెలిమె తోడిన కన్నీళ్లే ఊరుతాయేమో? పరుచుకున్న పచ్చని పసిరికమీద.. వెచ్చటి నెత్తురు చిందించిన ఎర్రని పావురాలెన్నో.." "నెత్తుటి ముద్దగా మారిన తమ కన్న బిడ్డల్ని కుటుంబ సభ్యులకు ఇవ్వమని కోర్టులు చెప్పినా కనికరించని కర్కశత్వం ఈ రాజ్యానిది.. మావోయిస్టులను హత్యచేశారు కాబట్టే..? వారి మృత దేహాలను కుటుంబాలకు అప్పగించలేదు.! ఎందుకంటే..? ఎక్కడ నిజాలు బయటకు వస్తాయనే భయమే కదా"!?

"ఏం పర్లేదు.. ఇప్పుడు మనకోసం మనం ఏడుద్దాం.! వాళ్లకు తెలుసు దేనికోసం పోరాడుతున్నారో.! ఆ పోరులో ఏం కోల్పోతారో కూడా.. వాళ్ళే లేకపోతే.? ఆ అడవి మిగలదు.! ఆ అడవే లేకపోతే ఆదివాసులు మిగలరు.! ఇన్నాళ్లు అడవుందనీ.. అడవిలో అన్నలున్నారనే.. భరోసా వుండేది.! ఇప్పుడు ఆ అడవే లేకపోతే..? అన్నలే లేకపోతే..? నీకు నాకు భరోసా ఎవరిస్తారు..!? ఇప్పుడు వారి దిగులంతా మనమేమైపోతామనే..".!!

"మరణాన్ని జయించిన మండే అగ్ని గోళాలు మీరు.! మా హృదయాలే మీకు స్తూపాలు.. వీరు లారా మీకు.. ఎర్రెర్రని దండాలు.. పాదాపాదాన మీకు పరిపరి దండాలు .!! అందుకే 'ఏడేడూ దారుల్లో..ఎర్రాని దారుల్లో..' వీరులేరమ్మా.? వీరశూరులేరమ్మా..' అంటూ ..అడవిలోని చెట్టూ..పుట్టా..ఆకు.. అలమూ..చెలిమె..లన్నీ వారి త్యాగాలను స్మరించుకుంటున్నాయి..వేనోళ్ల దిక్కులు పిక్కటిల్లేలా 'లాల్ సలాం' కామ్రేడ్స్ అని నినదిస్తున్నాయి.!!

- రాధారపు నర్సయ్య
(నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో)



అప్పుడు 'చారూ మజుందార్'
ఇప్పుడు 'నంబాల కేశవ్ రావు'

72 ఏళ్ల 'భగత్ సింగ్'ను 'ఛత్తీస్‌గఢ్'లో మళ్లీ దహనం చేశారు

5 రోజుల పాటు.. మృతదేహాల కోసం కుటుంబ సభ్యుల పడిగాపులు

మమ్మల్నెవరూ సంప్రదించలేదు కాబట్టే దహనం చేశాం

పురుగులు పడ్డా సరే.. శవాన్ని ఇవ్వమన్నారు.!

బూడిదనైనా ఇవ్వండి నుదుట రాసుకుంటామన్నరు

కనికరించని 'ఖాకీ'లు సామూహిక దహనం

ఇదీ 'నారాయణ పూర్ ఎన్‌కౌంటర్' కుటుంబాల 'రక్త చరిత'

## 72 ఏళ్ల 'భగత్ సింగ్'ను 'ఛత్తీస్‌గఢ్'లో మళ్లీ దహనం చేశారు.!

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజ్ సహా 5 మంది మావోయిస్టు సహచరుల బంధువులు తమ మృతదేహాలను స్వీకరించడానికి ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ ఆసుపత్రి గేటు వద్ద రోజుల తరబడి వేచి ఉన్నారు.మృతదేహాలను వారి బంధువులకు అప్పగించాలని హైకోర్టు ఆదేశించిన తర్వాత కూడా, పోలీసులు వారి మృతదేహాలను అప్పగించలేదు. ముఖ్యంగా..'బసవరాజ్' మృతదేహాన్ని ఆయన స్వస్థలమైన , శ్రీకాకుళంకు తీసుకువెళితే, వందలాది మంది ఆయన అంత్యక్రియల్లో పాల్గొంటారు" అని పోలీసులు చెప్పారు. భయంతో వణికిపోతున్న పోలీసులు.. బసవరాజ్‌తో సహా అందరి సహచరుల మృతదేహాలను రహస్యంగా దహనం చేశారు. అది కూడా మావోయిస్టు సహచరుల బంధువులు వేచి ఉన్న ఆసుపత్రికి 3 కి.మీ దూరంలో నిప్పంటించారు. చివరకు వారు తమ రక్త బంధువులకు, తమ జన్మనిచ్చిన తల్లికి కూడా తమ ముఖాలను చూపించలేదు. ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఈ పిరికిపంద చర్య ద్వారా..వారు 'మావోయిస్ట్ జనరల్ సెక్రటరీ బసవరాజ్ చంపబడ్డాడు' అని అంటున్నారు.! కానీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స కోసం చేరిన కామ్రేడ్ బసవరాజ్‌ను అపహరించి చంపారు. మరణించిన వ్యక్తి యొక్క చివరి సంఘటన గౌరవప్రదంగా ఉండాలని రాజ్యాంగం చెబుతోంది. రాజ్యాంగం ప్రకారం 'మర్యాదకరమైన ఖననం' కూడా మనలో ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు.. కానీ పాలక వర్గానికి న్యాయస్థానం పడిపోయిన బఠానీతో సమానమని వారు మ-రోసారి నిరూపించారు.! 'మావోయిస్టులు చట్టవిరుద్ధులు'దాని కోసం మేము వారిని కాల్చివేస్తాం' అని చెబుతున్నారు.

## నాటి సీన్ రిపీట్!

భగత్ సింగ్ మృతదేహాన్ని చూడటానికి బ్రిటిష్ వారు భయపడి సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు. కానీ అతని బూడిద నుండి లేచిన వేలాది మంది సహచరులు నేడు మైదానంలో నిలబడి, జైలుకు వెళుతున్నారు. బుల్లెట్లకు బలిదానం చేస్తున్నారు. అయినప్పటికీ వారు ప్రజల కోసం దృఢంగా పోరాడుతున్నారు. వారు ఎట్టిపరిస్థితుల్లోనూ పాలక వర్గానికి తలవంచరు.!

## నేటి 72 ఏళ్ల బసవరాజ్ భగత్ సింగ్ లాంటివాడు!

శ్రామిక ప్రజల విముక్తి కోసం ప్రాణాలను అర్పించిన సహచరుల త్యాగాలను, వారి చరిత్ర ఆదర్శాలను నిలబెట్టి, పాలకవర్గం పిరికితనాన్ని ఉమ్మివేస్తుంది.! నిర్జీవ శరీరాన్ని చూసి వణికిపోయే పిరికివాళ్ళు వీరు.! అవును, శత్రువు కాగితపు పులి.!



## అప్పుడు చారుమజుందార్.. ఇప్పుడు నంబాల..!

చార్ మజుందార్ మరణాంతరం మృతదేహాన్ని సిలిగురికి తీసుకెళతామని కుటుంబ సభ్యులు అడిగినా వాళ్లకు మృతదేహాన్ని ఇవ్వకుండా భద్రతా బలగాల కనుసన్నల్లో కలకత్తా శ్మశాన వాటికలో పోలీసులే దహన సంస్కారాలు నిర్వహించినట్లుగానే ఇప్పుడు నంబాల కేశవరావు, ఇతర విప్లవ వీరుల విషయంలోనూ పోలీసులు అదే చేశారు. నక్సల్బరీ పంథా అంటే రాజ్యానికి అప్పుడు ఇప్పుడు ఇదే భయం.!!



## నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు విడిచిన..

మరణం అనివార్యమేగాని విచారకరం.! బలమైన రాజ్యంతో హింసాయుత ప్రతిఘటన ఫలితాన్ని ఇవ్వదనే రుజువైంది.! ఛత్తీస్‌గఢ్ అబూజ్‌మఢ్ అడవుల్లో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్-సీపీఐ-మావోయిస్ట్) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబళ్ల కేశవరావు అలియాస్ బసవరాజు కన్నుమూయడం ఆధునిక భారత ప్రజాస్వామ్య చరిత్రలో కీలక మలుపు. రాజ్యాంగబద్ధంగా నడవాల్సిన దేశంలో సాయుధ పోరాటమే మార్గంగా ఏ రాజకీయ పార్టీ అయినా ఎంచుకోవడం సబబు కాదనేది అత్యధిక ప్రజాస్వామ్యవాదుల నిశ్చితాభిప్రాయం. ఈ నేపథ్యంలో పూర్వపు వరంగల్ రీజినల్ ఇంజినీరింగ్ కాలేజీలో (ఆర్ఈసీ-నేటి ఎన్ఐటీ) ఎంటెక్ వరకూ చదివిన కేశవరావు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో హింసామార్గం ఎంచుకున్న వామపక్ష తీవ్రవాద రాజకీయపక్షంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి, తాను నేర్చుకున్న సైనిక వ్యూహాలతో 'సుప్రీం కమాండర్' స్థాయికి చేరడం కూడా తెలుగునాట రాజకీయ విశ్లేషకులు గుర్తించే ముఖ్య పరిణామం. రాజ్య వ్యవస్థ ఎంత దుర్మార్గంగా వ్యవహరించినా, నియంతృత్వ పోకడలతో ప్రజలను తరచు అణచివేసే స్వభావం కలిగి ఉన్నాగాని-దాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుత మార్గంలో, సత్యాగ్రహం ద్వారా ఎదు-ర్కోవాలని సోషలిస్టు దిగ్గజాలు డా.రామ్ మనోహర్ లోహియా, జార్జి ఫెర్నాండెజ్, ములాయం సింగ్ యాదవ్ పదే పదే చెప్పారు. ఆధునిక రాజ్యానికి అత్యంత బలమైన ఆయుధాలు కలిగి ఉన్న కారణంగా అది నడిపే నేతలు, పార్టీలు ఎంత అప్రజాస్వామికంగా పాలన సాగించినా- ప్రజాతంత్ర పంథాలోనే ప్రతిఘటించాలి. లేకుంటే విజయం సిద్ధించదు. ఏదేమైనా తాను నమ్మిన లక్ష్యం కోసం ప్రాణం పోగొట్టుకోవడానికి సిద్ధపడి, ఈ పోరాటంలో కనుమరుగైన నంబళ్ల కేశవరావు వంటి నేతల మరణం ప్రజాస్వామ్య వాదులను ఆలోచింపజేసే పరిణామం.ఇలాంటి త్యాగాలు వృధాకాకూడదనే పౌరసమాజం కోరుకుంటుంది.!!



# లక్నో చెత్త రికార్డు నమోదు

**లక్నో:** ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది. ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో రిషబ్ పంత్ 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయినప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు ఈ భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయారు. ఆర్సీబీ 18.4 ఓవర్లలోనే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఆర్సీబీ క్వాలిఫయర్-1కి చేరుకుంది. అదే సమయంలో ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఆ మూడు సార్లు కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన మొదటి జట్టుగా లక్నో సూపర్ జెయింట్స్ నిలిచింది. ఈ సీజన్ లో ముందుగా మార్చి 24న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై లక్నో 209 పరుగులు చేసింది. కానీ లక్నో జట్టు ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఢిల్లీ ఆ మ్యాచ్‌లో విజయం సాధించింది. దీని తర్వాత రెండోసారి లక్నో సూపర్ జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై 205 పరుగులు చేసింది. అప్పుడు కూడా రిషబ్ పంత్ జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే తాజాగా ఆర్సీబీపై 227 పరుగులు చేసిన తర్వాత కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్ లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్నప్పుడు రిషబ్ పంత్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సెంచరీ చేశాడు. ఆర్సీబీపై 61 బంతుల్లో 118 పరుగులు చేసి రిషబ్ పంత్ అజేయంగా నిలిచాడు. ఇందులో 11 ఫోర్లు, 8 సిక్సర్లు రిషబ్ పంత్ బ్యాట్ నుంచి వచ్చాయి.

# ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్‌సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. ఆర్‌సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది. ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్‌సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి. ఆర్‌సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్‌సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్‌సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి. టాప్ 2లో నిలిస్తే ఫైనల్‌కు చేరుకునే ఆర్‌సీబీ చరిత్ర ఈసారి టైటిల్ గెలిచి కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.

# మనసు గెలుచుకున్న పంత్..



**లక్నో:** ఐపీఎల్ 2025 లీగ్ దశలో చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా ముగిసింది. లక్నోలో జితేష్ శర్మ ఆర్‌సిబిని టాప్-2కి తీసుకెళ్లాడు. 33 బంతుల్లో 85 పరుగులు చేసిన అతని ఇన్నింగ్స్ మొత్తం మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. కానీ అంతకు ముందు ఒక చిన్న చిలిపి సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. లక్నో సూపర్ జెయింట్స్ స్పిన్నర్ దిగ్వేష్ రాఠి నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో అతనిని మన్కడ్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ కెప్టెన్ రిషబ్ పంత్ తరువాత అప్పీల్‌ను ఉపసంహరించుకున్నాడు. దిగ్వేష్ రతి జితేష్ శర్మను మన్కడేట్ చేశాడు. రిషబ్ పంత్ అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్నాడు కానీ విరాట్ కోహ్లీ ఈ చర్యపై చాలా సీరియస్ అయ్యాడు. క్వాలిఫయర్ 1 చేరుకోవడానికి ఆర్‌సిబికి రికార్డు ఛేజింగ్ అవసరం. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్, స్టాండ్-ఇన్ కెప్టెన్ జితేష్ శర్మ జట్టును ఈ లక్ష్యం వైపు నడిపించాడు. అతను పూర్తి ఫామ్‌లో ఆడుతూ ఎకానా స్టేడియంలో రన్ రేట్‌ను 10 కంటే తక్కువగా తీసుకువచ్చాడు. మ్యాచ్‌ను మలుపు తిప్పడానికి చివరి ప్రయత్నంగా, %బూ+% బౌలర్ దిగ్వేష్ రాఠి 17వ ఓవర్‌లో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో రనౌట్‌కు ప్రయత్నించాడు. జితేష్ క్రీజు వెలుపల బాగా ఉన్నప్పుడు తన ఆట ప్రారంభమైంది. కానీ రీప్లేలలో రతి తన బౌలింగ్ యాక్షన్ పూర్తి చేసినట్లు తేలింది. కాబట్టి రనౌట్ చెల్లదు. %బూ+% కెప్టెన్ రిషబ్ పంత్ కూడా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి అప్పీల్‌ను ఉపసంహరించుకున్నాడు. అయితే, థర్డ్ అంపైర్ నాటౌట్ నిర్ణయం తీసుకున్న తర్వాత, జితేష్ ఒక నిట్టూర్పుతో పంత్‌ను కౌగిలించుకున్నాడు. అదే సమయంలో, పెవిలియన్‌లో దిగ్వేష్ చేసిన ఈ చర్యను చూసి విరాట్ కోహ్లీ కోపంతో ఊగిపోయాడు. అతను పట్టుకున్న బాటిల్‌ను గ్లాసుపైకి విసిరేశాడు. దిగ్వేష్ రతి మన్కడ్ ప్రయత్నం క్రికెట్ క్రీడా స్ఫూర్తిపై చర్చకు దారితీసింది. అతను ఇప్పటికే %ఖా% 2025లో ఒక మ్యాచ్ కోసం సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. అతని 'నోట్‌బుక్ సెలబ్రేషన్'పై కూడా వివాదంలో చిక్కుకున్నాడు. కెప్టెన్ రిషబ్ పంత్ అప్పీల్‌ను ఉపసంహరించుకోవడం ద్వారా క్రీడా స్ఫూర్తికి ఒక ఉదాహరణగా నిలిచాడు. ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే, టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్, కెప్టెన్ రిషబ్ పంత్ తుఫాను సెంచరీ ఇన్నింగ్స్ కారణంగా 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండవ సెంచరీని సాధించాడు. 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 అద్భుతమైన సిక్సర్లతో అజేయంగా 118 పరుగులు చేశాడు. లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు త్వరిత ఆరంభాన్ని ఇచ్చారు. కోహ్లీ 54 పరుగులతో అర్ధ సెంచరీ చేశాడు. దీని తర్వాత, తప్పిపోయిన మన్కడ్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకుని, జితేష్ శర్మ %=జదీ%కి విజయాన్ని అందించాడు. స్టాండ్-ఇన్ కెప్టెన్ కేవలం 33 బంతుల్లో అజేయంగా 85 పరుగులు చేశాడు. జట్టు ఇంకా 8 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇలా చేయడం ద్వారా అతను మ్యాచ్ ఫలితాన్ని మార్చాడు. మయాంక్ అగర్వాల్ అతనికి మంచి మద్దతు ఇచ్చి 41 పరుగులు చేశాడు. ఆర్‌సిబి ఈ లక్ష్యాన్ని 6 వికెట్లు మిగిలి ఉండగా, 8 బంతులు ముందుగానే సాధించింది.

# టికెట్ల కోసం హెచ్‌సీఏ సెక్రటరీ బెదిరింపులు

## హెచ్‌సీఏ వర్సెస్ సన్‌రైజర్స్ వివాదం

## అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తి

**హైదరాబాద్:** సన్ రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ జట్ల మధ్య జరిగిన వివాదం మరో మలుపు తిరిగింది. ఈ వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు తెలిశాయి. హెచ్‌సీఏ అక్రమాలపై సంచలన విషయాలు బయటపడ్డాయని సమాచారం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ అదనపు టికెట్ల కేటాయింపు వ్యవహారంలో విచారణ జరిగిన విషయం తెలిసిందే. హెచ్‌సీఏ సెక్రటరీ జగన్మోహన్ రావు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. నిజానికి ఇప్పటికే ప్రతి మ్యాచ్ కు సంబంధించి పది శాతం టికెట్లను ఎస్ఆర్‌హెచ్ ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై సెక్రటరీ ఒత్తిడి తెచ్చినట్లు ఎస్ఆర్‌హెచ్ ఆరోపించింది.. ఇక నిబంధనలకు మించి ఫ్రీగా 10 శాతం టికెట్లు అదనంగా ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ యజమాన్యం తేల్చి చెప్పగా, ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారని తెలుస్తోంది. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఫ్రాంచైజీని సెక్రటరీ.. ఇబ్బందుల గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు కూడా వేశారు. ఎస్ఆర్‌హెచ్‌ను హెచ్‌సీఏ పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయింది. కాగా.. హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తయి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పాసుల విషయంలో హెచ్ సీఏ ఇబ్బందులు పెడుతున్నట్లు ఫ్రాంచైజీ వర్గాలు ఆరోపణలు చేశాయి. ఇందుకు సంబంధించిన ఒక మెయిల్ కూడా బహిర్గతమైంది. అలాగే, పాసుల కోసం హెచ్‌సీఏ తమను బెదిరింపులకు గురి చేసిందని SRH యాజమాన్యం సంచలన ఆరోపించింది. పాసులు ఇవ్వకపోతే స్టేడియంలోని కొన్ని బాక్సులకు తాళాలు వేసి ఇబ్బందులు పెట్టారని పేర్కొంది.. ఇలాగైతే తమ వల్ల కాదని.. తాము వేరే చోటుకు వెళ్లిపోతామని హెచ్?సీఏకి సన్ రైజర్స్ హైదరాబాద్ మేనేజ్మెంట్? లేఖ రాసింది. దీంతో ప్రభుత్వం వేగంగా స్పందించి, నష్ట నివారణ చర్యలకు దిగింది. విజిలెన్స్ విచారణకు ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తై, నివేదికను ప్రభుత్వానికి అందడంలో పలు విషయాలు బహిర్గతం అయ్యాయి.

# 58 మందిలో వైభవ్ సూర్యవంశీదే అగ్రస్థానం

**గుజరాత్ :** ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. కేవలం 14 ఏళ్ల వయసులో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన శతకం ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, తన శతకంలో అతను బౌండరీల ద్వారా సాధించిన పరుగుల శాతం ప్రపంచంలోనే అత్యధికంగా నిలిచి, 58 మంది సెంచరీ హీరోల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 101 పరుగులు (7 ఫోర్లు, 11 సిక్సర్లతో) సాధించి, ఆర్ఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 94 పరుగులు కేవలం బౌండరీల ద్వారానే రావడం విశేషం. అంటే, తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాట్స్‌మెన్ సెంచరీలోనైనా బౌండరీల ద్వారా సాధించిన అత్యధిక పరుగుల శాతంగా మారింది. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 58 మంది బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. ఈ 58 మందిలో వైభవ్ సూర్యవంశీ తన శతకంలో అత్యధిక బౌండరీ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ రికార్డును సాధించడం ద్వారా అతను తన సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...











# తదుపరి సినిమాలపై మహేశ్ టీమ్ ఫోకస్

## పలువురు దర్శకులను లైన్‌లో పెట్టినట్లు టాక్

గుంటూరు కారం సినిమా తర్వాత మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు. ప్రస్తుతానికి పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సమ్మర్ బ్రేక్ ఇచ్చారు. ఎప్పటిలాగే మహేష్ బాబు వెకేషన్‌కి వెళ్లిపోయాడు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది, సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ఎవరికీ క్లారిటీ- లేదు. అయినప్పటికీ ఈ సినిమా పూర్తయిన తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయాలనే విషయం మీద ఆయన టీం ప్లానింగ్ రెడీ చేస్తోంది. నిజానికి ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన ముగ్గురు దర్శకులను లైన్‌లో పెట్టారు. ముందుగా సందీప్ రెడ్డి డైరెక్షన్‌లో ఒక సినిమా చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు- చెబుతున్నారు. ఒకవేళ అప్పటికే సందీప్ రెడ్డి సిద్ధంగా లేకపోతే, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సినిమా సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఎందుకంటే కల్కి సినిమా తర్వాత ఆ సినిమా బాగా నచ్చడంతో మహేష్ బాబు స్వయంగా ఆయనతో సినిమా చేయడానికి ఆసక్తి చూపాడు. వైజయంతి మూవీస్‌తో అనుబంధం కారణంగా నాగ్ అశ్విన్ కూడా మహేష్ తో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఆ సమయానికి ఆయన కూడా అందుబాటులో లేకపోతే.. అప్పుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికి బుచ్చిబాబు రామ్ చరణ్ హీరోగా 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. అయితే మహేష్ కోసం తాను ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటున్నానని గతంలో కూడా ఆయన వెల్లడించారు. కాబట్టి రాజమౌళి సినిమా తర్వాత వెంటనే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరితో ఒక సినిమా ప్లాన్ చేసే అవకాశం ఉంది.

# హరిహర వీరమల్లులో అదిరిపోతున్న సాంగ్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతి కృష్ణలు తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడో రావాల్సింది.. కానీ ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ఫైనల్‌గా ఈ జూన్ 12న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక విడుదల సమయం దగ్గర పడుతుండడంతో, ఒక్కో అప్ డేట్ వదులుతున్నారు మూవీ మేకర్స్. కాగా ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ కాగా, తాజాగా సినిమా నుంచి నాలుగో సాంగ్ కూడా విడుదలైంది. ఇక ఈ సాంగ్ లో నిధి లుక్ అదిరిపోయింది. లిరిక్స్ బ్యాగ్రౌండ్ స్మూత్‌గా కిక్కిచ్చేలా ఉందని చెప్పాలి. కీరవాణి మంచి ట్యూన్‌ని అందించగా శ్రీహర్ష ఈమని ఇచ్చిన సాహిత్యం కూడా బాగుంది. ఇక ఈ సాంగ్ లో లిప్సిక భాష్యం గొంతు, బాగా ప్లస్ అయ్యిందని చెప్పాలి. అలాగే సాంగ్ లో విజువల్స్ కూడా ఒకింత ఆశ్చర్యకరంగా ఉన్నాయి. సాంగ్ మూడ్ కి తగ్గట్టుగా సెట్ చేసిన సెట్టింగ్స్ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఇక నిధి అగర్వాల్ అయితే మెయిన్ ఎసెట్ అని చెప్పవచ్చు. తన గ్లామర్ ఇంకా తన డాన్స్ మూమెంట్స్ సాంగ్ లో చాలా బాగున్నాయి. మొత్తానికి నాలుగో పాట కూడా అదిరిపోయింది.



# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ

గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హిరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్-టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.





# మిరాయ్ టీజర్ అదుర్స్

హనుమాన్' లాంటి భారీ హిట్ అందుకున్నా తేజ సజ్జ మళ్ళీ అదే తరహాలో 'మిరాయ్' వంటి భారీ పాన్ వరల్డ్ చిత్రంతో వస్తున్నాడు. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ షూటింగ్‌కి, కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటున్నప్పటికీ ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ అందరికీ షాకిచ్చింది. ఒక్కో పోస్టర్ మాత్రం మూవీ అంచనాలు బాగా పెంచేసింది. ఇక ఈ రోజె అవైటెడ్ టీజర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇండియన్ సినిమా దగ్గర ఎన్నో భారీ సినిమాలు వస్తున్నాయి కానీ కంటెంట్ ఉంటే దానికి తగ్గట్టుగా కావాల్సిన ప్రామిసింగ్ విజువల్స్ కూడా చాలా మెయిన్. ఇక 'మిరాయ్' దానికి అతీతంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. స్టన్నింగ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఒక హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీల్ వచ్చింది. ముఖ్యంగా మంచు మనోజ్.. అదరకొట్టాడు. సాహస సన్నివేశాల్లో తేజ ఎక్కడా కూడా అసలు కాంప్రమైజ్ అయినట్టే కనిపించడం లేదు. అలాగే ఇండియన్ సినిమాకు ఒక సరికొత్త అవుట్ ఆఫ్ ది బాక్స్ సినిమాగా ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఇక లాస్ట్ షాట్‌లో రాముని రాకపై చూపించిన విజువల్ వర్ణనాతీతం.. మొత్తానికి 'మిరాయ్' తెలుగు ఇండస్ట్రీని మరో మెట్టు ఎక్కించేలా కనిపిస్తుంది.


Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# తరతరాలకు తరగని వెలుగు-యుగపురుషుడు ఎన్.టి.ఆర్

## మహానాడులో తారకరాముడిని స్మరించుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తరతరాలకు తరగని వెలుగు..,యుగపురుషుడు ఎన్.టి.ఆర్.. అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. కడప వేదికగా జరుగుతున్న రెండో రోజు మహానాడులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాచిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఆ మహా నేతను స్మరించుకోవడంతో పాటు ఎన్టీఆర్ తెలుగుజాతికి అందించిన సేవలను గుర్తుకు చేసుకున్నారు.'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులౌతారు. తరతరాలకు తరగని వెలుగవుతారు, ఇలవేలుపులౌతారు..' అంటూ వేటూరి రాసిన పాట.. తెలుగుతెర ఇలవేల్పు నందమూరి తారక రామారావుకు సరిగ్గా సరిపోతుందని చెప్పారు. ఆయన సినీ ప్రస్థానం అంతా ఆ పాట పల్లవిలోనే కనిపిస్తుందని తెలిపారు. చిత్ర పరిశ్రమలో ఎంతో మంది నటులు ఉంటారు. వివిధ తరహా పాత్రలు పోషించి ప్రేక్షకుల్ని మెప్పిస్తారు. కానీ, ప్రేక్షకులు దైవంగా భావించే మహానటుడు ఎన్.టి.రామారావు ఒక్కరేనన్నారాయన. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం అహర్నిశలు శ్రమించిన నందమూరి తారక రామారావు.., ప్రజా సేవకుడిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారన్నారు. దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించి.., ప్రజాస్వామ్య విలువల్ని కాపాడి..,అసలుసిసలైన రాజకీయనేతగా..,రాజకీయాలకే వన్నె తెచ్చి.. ఎందరికో ఆదర్శంగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో ఎంతో మంది మహానుభావులు పుట్టారు. వారి వారి రంగాల్లో అద్భుతమైన విజయాలు సాధించి పది మందికీ ఆదర్శంగా నిలిచారు. అయితే అందులో కొందరు కారణజన్ములుగా పేరు తెచ్చుకున్నారు. ప్రజలు వారిని దైవంగా కొలిచారు. తమ గుండెల్లో పవిత్రమైన స్థానాన్ని ఇచ్చారు. అలాంటి అతి కొద్దిమంది మహానుభావుల్లో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు అని కీర్తించారు. ఆ మహా నాయకుడి స్ఫూర్తితోనే ప్రస్తుతం ఏపీ సీఎం



చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతూ.. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ నవ్యాంధ్ర నిర్మాణానికి బాటలు వేస్తున్నారని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు.

# ధాన్యంతో రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు


- కుమ్మరికుంట్ల గ్రామంలో రైతుల ధర్నా
- కొనుగోలు కేంద్ర నిర్వహకుల నిర్లక్ష్యం
- తడసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- రైతులను ఆదుకునే వారు లేరా అని నిరసన



**నేటి సాక్షి మహబూబాబా ద్ నరసింహుల పేట (భూక్యా రవినాయక్ )మే 28 :**దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో బుదవారం దంతాలపల్లి - సూర్యాపేట మె-యిన్ రోడ్డు పై రైతులు ధాన్యం బస్తాలతో ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 55 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తీసుకు వచ్చామని, కొనుగోలు కేంద్ర నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే ధాన్యం తడిసిందని,మామూళ్లు ఇచ్చిన వారికే కాంటాలు నిర్వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. నిర్వాహకులు తమ ఇష్టానుసారం వ్యవహరించడం వల్ల మా ధాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, తక్షణమే స్పందించి సంబంధిత అధికారులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్ చేశారు.రైతులు ధర్నా చేస్తున్న క్రమంలో ఓ కాంగ్రెస్ నాయకుడు వచ్చి మిమ్మల్ని ధర్నా చేయమని ఎవరు అన్నారని బెదిరిస్తున్నాడని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సదరు అధికార పార్టీ నాయకునికి కొనుగోలు నిర్వాహకులకు ఉన్న ముడుపుల లోపాయకారి ఒప్పందంతో రైతులకు అన్యాయం జరుగుతుందని ఇప్పటికైన రైతులకు న్యాయం చేయాలని ధర్నా చేయడంతో బారీగా వాహనాలు నిలిచి ట్రాఫిక్ జామ్ అయ్యింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి పోలీసులు తహసిల్దారుతో చరవాణిలో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అడగడంతో దానికి తహసిల్దారు స్పందిస్తూ కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు.ఆరుకాలం కష్టపడి ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు చేసే నాధుడే లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇంకా ఎన్నిరోజులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాయాలని రైతులు పోలీసుల, అధికారుల కాళ్ళు మొక్కడం కలచివేసింది. దర్నాలో చల్ల గోవిందు కోడి వెంకన్న జటంగి రామచంద్రు మంగి రామ్మూర్తి ఏరుకొండ ప్రశాంత్ తండ్రి ఉప్పలయ్య .గంధసిరి లక్ష్మణ్ తండ్రిపిచ్చయ్య కారుపోతుల మీసాల సోమయ్య, దుండి శీను, తండా రామస్వామి, పాలకుర్తి బాబు, వెంకన్న, సోమలింగం బిక్షం, లక్ష్మయ్య, సోమయ్య, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మక్తల్ ఎమ్మెల్యే

**నేటి సాక్షి,నారాయణపేట,మే 28 :** పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ డా వాకిటి శ్రీహరి అనంతరం గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అప్పుల్లో ఉన్న పేదోడికి సహాయం అందించే కార్యక్రమాల్లో భాగంగా కళ్యాణ, లక్ష్మి షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు మక్తల్ నియోజకవర్గం లోని ఏడు మండలాలకు గాను కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను 2122 మందికి (ఇరవై ఒక్క కోట్ల 22 లక్షల రూపాయలను) ఇవ్వడం జరిగిందని గౌరవ ఎమ్మెల్యే అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు




# ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ చేయాలి



- ఈనెల 31న గద్వాలకు తరలిరండి...
- సీడ్ పత్తి రైతులపై కంపెనీలు మరియు ఆర్గనైజర్ల దోపిడీ అన్యాయం
- సీడ్ పత్తి రైతుల సమస్యపై జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేస్తాం...
- విలేకరుల సమావేశంలో పాల్గొన్న....నెట్టెంపాడు గోవింద్.

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** ధరూర్: జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి రైతులను సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్లు అనేక రకాలుగా దోపిడీ చేస్తున్నారని, ఈ విషయంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి నివేదిక అందజేయడానికి జిల్లాలో ఉన్న రైతులు ఈ నెల 31న పెద్ద ఎత్తున గద్వాలకు తరలిరావాలని మండల కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. సీడ్ పత్తి సాగు చేస్తున్న రైతులను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రోజుకో కొత్త నాటకానికి తెర లేపుతూ, అన్యాయంగా నట్టేట ముంచుతున్నారని వారి దోపిడీకి అడ్డుకట్ట వేయాలని కోరారు. ప్యాకెట్ పై రేట్లు పెంచాల్సిన కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రేట్లు పెంచకుండా రైతులను అన్యాయం చేస్తున్నారని అలాగే పాస్ అయిన విత్తనాలను ఫెయిల్ అయినట్లు నిర్ధారణ చేసి అనేక రకాలుగా రైతులను అప్పులపాలు చేసి కొత్త నాటకానికి తెరలేపుతున్నారని తెలిపారు. మొదటినుంచి సీడ్ పత్తి రైతుల తరఫున నడిగడ్డ హక్కుల పోరాట సమితి పోరాటం చేస్తుందని, ఆర్గనైజర్ల దోపిడీ అడ్డుకట్ట వేయడానికి రైతులను మమేకం చేయడానికి ఎల్లప్పుడు ముందుంటుందని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి కంపెనీలు మరియు ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలపై, సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై నివేదిక అందజేయడానికి ఈ నెల 31న జిల్లాలో ఉన్న రైతులు తప్పకుండా గద్వాలకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు జమ్మన్న, ఉపాధ్యక్షులు అడవి ఆంజనేయులు, మల్దకల్, ఆంజనేయులు, మండల కార్యదర్శి రాము, నాయకులు వీరేష్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ జాతరకు చెవిరెడ్డి సారె సమర్పణ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తణపల్లి గ్రామంలో జరుగుతున్న గంగమ్మ జాతరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సారెను సమర్పించారు. బుధవారం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి గంగమ్మ జాతరకు సారెను తీసుకువెళ్లిన ఆయన తణపల్లి గ్రామంలో జాతర నిర్వాహకులకు అందజేశారు. గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి సారెకు మహిళలు కర్పూర హారతులు అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నడివీధి గంగమ్మకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామంలో ఆలయం వద్దకు వచ్చిన మహిళలు, పెద్దలు అందరినీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆప్యాయంగా పలుకరిస్తు జాతర మహెూత్సవంలో పాలు పంచుకున్నారు. సారె సమర్పించిన వారిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు వైస్ఎంపీపీ మాదవరెడ్డి, తణపల్లి గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు విజయ్ సింహ రెడ్డి, పార్టీ నేతలు దశరథ రామిరెడ్డి, హేమంత్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, హరి, సూరి తదితరులు వున్నారు.

# నగరపాలక సంస్థ లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వర్గీయ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్ర పటానికి కమిషనర్ ఎన్.మౌర్య, స్టేట్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ విజయకుమార్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ , కార్పొరేటర్ నారాయణ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి జయంతి వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట, మే 28 :** పేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో బుధవారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఎస్ సి ఎస్ చైర్మన్ వెంకట్రామారెడ్డి ధన్వాడ మత్స్య కార్మిక సంఘ అధ్యక్షులు నీరేటి నరసింహనాయుడు మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ కించే రఘువీర్ సీనియర్ నాయకులు సి కొండారెడ్డి నారాయణపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరేటి రామచంద్రయ్య జట్రం రాములు గౌడ్ పటేల్ నరసింహులు సంద బాల నరసింహులు నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు అధ్యక్షులు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి పి.గోపికృష్ణ,కెంచె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** బుధవారం గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని భరత్ మాల హైవే మండ్ల గేరి స్టేజ్ సమీపంలో నూతన శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ షాప్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. మ్మెల్యే కి యజమాని శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ ,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, నాయకులు ఉరుకుందు, భీమ రాయుడు, యుగంధర్ గౌడ్, రంగారెడ్డి, , భగవంతు ఖాసీం, యుగంధర్ , వీరేష్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
29 మే 2025


# మార్కెట్ లో నకిలీ విత్తనాలతో రైతన్నలు జాగ్రత్త

- వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం.
- బస్తాల పై పేరు, గడువు తేదీ సరి చూసుకోవాలి
- విక్రయాల పై అధికారుల నిఘా తొలకరి చినుకులు పలకరించాయి.




**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** విత్తనాలు కొనుగోలు ఇలా వ్యవసాయ శాఖ చేత లైసెన్ తీసుకున్న డీలర్ల నుంచి విత్తనాలు కొనుగోలు చేయాలి. బస్తాలపై పేరు, గడువు తేదీని తప్పకుండా గమనించాలి సరిగ్గా సీలు చేసి ఉన్న బస్తాలు, ధ్రువీకరణ పత్రాలు ఉన్న విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి. రశీదు తప్పనిసరి రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత రశీదు తప్పకుండా తీసుకోవాలి, రసీదు పై విత్తన రకం, గడువు తేది పేర్కొనేలా డీలర్ సంతకం తీసుకోవాలి. రైతు సంతకం కూడా ఉండేలా చూసుకుంటే మేలు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలను తీసుకోవడం మేలు. రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ ద్వారా ధ్రువీకరించిన విత్తనాలు విక్రయించాలి. వీటిని కొనుగోలు చేసే సమయంలో బస్తాపై ట్యాగ్ ఉందో లేదో గమనించాలి. ట్రూత్ఫుల్లీ లేబుల్డ్ విత్తనాలు కూడా మార్కెట్లో లభ్యమవుతున్నాయి. ఈ రకం విత్తనాలు కూడా జిల్లాలో కొనుగోలు జరుగుతున్నాయి. వీటి కొనుగోలు చేసేముందు విత్తన సంచి పై విత్తన ప్రమాణాలు ముద్రించి ఉన్న టాగ్ విత్తనాలు (వరి)మాత్రమే కొనుగోలు చేయాలి. ఈ విత్తనాలను రైతులు కేవలం ఆయా కంపెనీ నమ్మకం పై మాత్రమే కొనుగోలు చేయాలి. పూర్తి వివరాలు తీసుకొని డీలర్ల సంతకం తీసుకోవాలి. పత్తి విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, లాట్ నంబర్ చూసుకోవాలి.

**ఎరువులపై జాగ్రత్తలు**

పంటల అధిక దిగుబడి కోసం ఎరువులు ఎంతో మేలు చేస్తాయి. కానీ కొంతమంది దళారులు, వ్యాపారులు నాసిరకం ఎరువులు అమ్ముతూ రైతులను మోసం చేస్తున్నారు. ఫలితంగా అమాయక రైతులు మోసపోతున్నారు. కొన్ని మెలకువలు పాటిస్తే నకిలీలను నివారించే అవకాశం ఉంది. లైసన్ ఉన్న దుకాణంలో మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలి. డీలర్ బుక్ లో రైతులు తప్పకుండా సంతకం చేయాలి

# క్రీడలు శరీర దారుఢ్యానికి దోహదం

**వత్తుగుండ్ల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ విజేతకు రూ.15వేలను అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్**

**నేటి సాక్షి,నారాయణపేట, మే 28:** క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం వత్తుగుండ్ల గ్రామంలో క్రికెట్ ట్రోఫీ వత్తుగుండ్ల సీజన్-4 ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన జట్టుకు రూ.15వేలను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు తమ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని తెలిపారు. టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు ట్రోఫీలను అందజేశారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు వినయ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధు-



సూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, శివరాజ్, మన్నె గోపాల్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్, వై.సంతోష్, క్రీడాకారులు, యువకులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు

- పశువుల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల :**పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ చెక్‌పోస్టుల లో 24 గంటలూ నిరంతర నిఘాలో ఉంటాయనీ, పోలీసు శాఖ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ వివరించారు. పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని, అనుమతి పత్రాలు లేకుండా ఆవులు, దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని సూచించారు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.



# పల్లె దవాఖానాలను ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి సాక్షి - కోరుట్ల :**కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ-తిమ్మాపూర్ గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం హెల్త్ సబ్ సెంటర్ లను ప్రారంభించారు. వర్షకొండ తిమ్మాపూర్ గ్రామలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.40 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్ లను ఈరోజు కోరుట్ల ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడ్డంకనే దవాఖానాలపై నమ్మకం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం విద్యా వైద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గుర్తుచేశారు. అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపాలని కోరారు. మహిళలకు ప్రతి మంగళవారం ఉచిత పరిక్షలు చేస్తున్నారని ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన సుమారుగా 150 పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలకు రూ.20 లక్షలు సరిపోనందున అవసరమైన నిధులు ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాలను వారితో పాటు డిఎం అండ్ హెచ్ వో ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్, డా.అంజిత్ రెడ్డి, వైద్యాధికారులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “ఇది క్రీడా ప్రాంగణమేనా”? ఆటలు ఆడుకునేది ఎలా?

**అలంకార ప్రాయంగా క్రీడా ప్రాంగణాల**

**నేటిసాక్షి, త్రిపురారం :** గ్రామీణ ప్రాంత యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్న ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలల్లో నెలకొల్పిన, క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మారి, దట్టమైన చెట్లు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తూ ఉన్నాయి. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు లక్షల రూపాయలు ఖర్చు చేశారు కానీ, కనీస వసతులు లేక, వీటి నిర్వహణను అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో, ఎక్కడికక్కడ కంప చెట్లు, పిచ్చి చెట్లతో దర్శనమిస్తూ ఉన్నాయి. వేసవికాలంలో యువత ఆటలాడుకునేందుకు మైదానాలు అనువుగా లేకపోవడంతో, ప్రభుత్వ లక్ష్యం నీరు కారుతుందని, గతంలో మండలంలోనీ అన్ని గ్రామ పంచాయతీలలో క్రీడ ప్రాంగణాలలో సౌకర్యాలు కల్పనకు వివిధ పనులు చేపట్టిన, అసంపూర్తిగానే నిర్మాణాలు జరిగాయని, కొన్నిచోట్ల అరకొర వసతుల కరణంగా నిరుపయోగంగా




మారాయని, క్షేత్ర స్థాయిలో ఎక్కడ ఇవేమీ కనిపించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధింత అధికారులు, ప్రజాప్రతినిధులు కన్నేసి చూసిన పాపాన పోలేదని, ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి, క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ప్రతి ఒక్కరికి వ్యాయామం చాలా అవసరం కాబట్టి వాకింగ్ ట్రాక్, వాలీబాల్, కబడ్డీ, లాంగ్ జంప్ కోర్టులను ఏర్పాటు చేయాలని క్రీడాకారులు, ప్రజలు, యువత, వాకర్స్ కోరుతున్నారు.

# గన్నేరువరం లో ఘనంగా పోచమ్మ బోనాలు



**నేటిసాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని మాదిగ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. డబ్బు చప్పుల మధ్య మహిళలు బోనం ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో నృత్యాలు చేసుకుంటూ పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించారు. పిల్ల పాపలతో పాడిపంటలతో చల్లగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం కల్లు శాఖ నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కవ్వంపల్లి మునీందర్, రామంచ ఈదయ్య, కల్లేపల్లి బాలయ్య యువకులు తదితరులు పాల్గొన్నారు

# పేట ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు

**పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**



**నేటి సాక్షి, నారాయణపేట, మే 28 :** నారాయణపేట ఆర్టీసీ డిపోలో ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సులను నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్యం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. . ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ తాజా మాజీ కౌన్సిలర్లు ఎండి సలీం, మహేష్, ఆర్టీవో సభ్యులు పోస్టల్ రాజు మరియు శివన్న సైన్యం టీం కురువ మనోజ్, బండి ఆనంద్, మసీ పవన్, బసప్ప, వకీల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ లో వర్షం....



**నేటి సాక్షి,నారాయణపేట మే 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో వర్షం కురిసింది. దీంతో వర్షం నీరు రోడ్లపై ప్రవహించడం జరిగింది. ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. వర్షం కురవడం వల్ల ఒకపక్క రైతులకు సంతోషాలు.... మరో పక్క భూములు దున్నిన రైతులు సకాలంలో విత్తనాలు వేయలేదని ఆలోచనలు....

# రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను అందజేయాలి

**ఫర్టిలైజర్స్ ను తనిఖీలు చేసిన జిల్లా అధికారులు**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటిదొడ్డి మండలం నందిన్నె మన గ్రోమోర్ సెంటర్ ను గద్వాల డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి సంగీతలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. పత్తి విత్తనాలను, ఎరువులను రిజిస్టర్ తో సహా తనిఖీలు చేశారు. రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను, ఎరువులను అందజేయాలని ఫర్టిలైజర్స్ డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ఏవో సాజిద్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.

.. దేప భాస్కర్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని గంగారం తండా మరియు సిరిగిరి పురం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య,కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య, రాజు నాయక్, లాజర్, పాండు నాయక్, జంగయ్య, సూర్య నాయక్, రవి నాయక్, సోమేశ్, వడ్డె శీను, వెంకటేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, నర్సింగ్ రావు బిక్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ.



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ తెలిపారు.బుధవారం మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకు కోళ్ల పడకల్ విలేజ్ సెక్రటరీ ఆధ్వర్యంలో..సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ ఇందిరమ్మ లబ్ధిదారులైన కుమ్మరి జయమ్మ మరియు ఎర్రకోటమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రోసిడింగులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎలుకటి కృష్ణ మంగళ కిషోర్ సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అల్లీపూర్ లో ఉచిత వైద్య శిబిరం

**నేటిసాక్షి, రాయికల్: :**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ఈ నెల29న ఉచిత వైద్ శిబిరం ఏర్పాటు చేసినట్లు జమాతే ఇస్లామె హింద్ కోరుట్ల శాఖ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ తెలిపారు. ఈ నెల మే 29 న జమాతే ఇస్లామె హింద్– కోరుట్ల, రాయికల్ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఈ వైద్యశిబిరంలో డాక్టర్. శశికాంత్ రెడ్డి(పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ వడ్నాలా రజిత (స్త్రీ వైద్య నిపుణురాలు), డాక్టర్ రమేష్ (చెవి, ముక్కు, గొంతు నిపుణులు), డాక్టర్ ప్రశాంత్ (జనరల్ వైద్య నిపుణులు), మిర్జా ఇనాయత్ బేగ్(కాస్మెటిక్ %డ% దంత వైద్య నిపుణులు) తదితర వైద్యులు పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు సి బి పి, లిపిడ్ ప్రొఫైల్స్, ఆర్ ఎఫ్ టి, ఎల్ ఎఫ్ టి, యూరిక్ యాసిడ్, థైరాయిడ్ ప్రొఫైల్స్, హెచ్ బి ఏ వన్ సీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రాయికల్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు ఇలియాస్ ఖాన్ కోరారు.

## బోర్నపెల్లి గోదావరి వద్ద చెక్పోస్టు ఏర్పాటు



**నేటిసాక్షి, రాయికల్ :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రాయికల్ మండలం బోర్నపెల్లి గోదావరి నది వద్ద పోలీస్ చెక్పోస్టును బుధవారం స్థానిక ఎస్ఐ సుధీర్రావు ఏర్పాటు చేసారు. ఆవులు, పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జగిత్యాల జిల్లా సరిహద్దు బోర్నపల్లి గ్రామంలో పశువైద్యాధికారుల పర్యవేక్షణలో 24 గంటలు పోలీసుల నిఘా లో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసామని ఎస్ఐ వివరించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని. ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసే సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలే తప్ప చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని స్వయంగా అట్టి వాహనాలను ఆపవద్దని సూచించారు.

# కాళ్లు మొక్కుతున్న బాంచన్.. మా వడ్లు కొనండి

### ఎమ్మార్వో కాళ్ళు మొక్కే పరిస్థితి వచ్చిందని మహిళ ఆవేదన



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట ( భూక్యా రవినాయక్)మే 28 :** మహబూబాబా ద్ జిల్లా నర్సింహులపేట మండలంలో 40 రోజులు గడి చిన కూడా ధాన్యం కనుగోలు చేయలేదని తమ రైతు గోసును పట్టించుకోవాలంటూ తాసిల్దార్ కాళ్లు మొక్కుతున్న మహిళా రైతు కొన్ని రోజులైతే మళ్లీ నారు పోయాలని ఏసింది ధాన్యమై కొనకపోతే సాగు ఎలా చేస్తామంటూ ఆవేదన వ్యక్తం రైతులు పగలనక రాత్రనక శ్రమజల్లులు కురిపించి కరముల కండలు కరిగించి బతుకు పంటను పండిస్తే.వారి ఆశలను నీర్జీవం చేసి రక్కసి రాజ్యం కాటేస్తుంటే కర్షకలోకం కకావికలమవుతున్నది. ప్రాణం శూన్యాన్ని కౌగిలించుకుంటున్నది.దేశ ప్రజల ఆకలిని తీర్చే రైతన్న వడ్ల కుప్పమీదే ఆవిరైపోతున్నడు.ఆ కష్టజీవి కన్నీరుకు. ఈ దగాకోరుల వెన్నుపోటే కదా.ముమ్మాటికీ ఇది రైతు హంతక ప్రభుత్వం.. ఇది రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం. .ధాన్యం కొనుగోలలో విఫల మైనందుకు రైతన్నకు క్షమాపణ చెప్పి, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేసి, రైతన్న బతుకుకు భరోసా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# 50 మూగజీవలు మృతి-బాధితుడికి కేఎల్ఆర్ ఆపన్నహస్తం

- అనారోగ్యంతో చనిపోయిన గొర్రెలు - మేకలు
- మహేశ్వరం మండలం డీజే తండాలో ఘటన



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డీజే తండాలో 50 మూగజీవాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి... కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు.భారీ వర్షాలకు పంటలు నష్టపోవడమే కాకుండా మూగజీవలు సైతం అనారోగ్యం పాలవుతున్నాయని దేప భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పిడుగుపాటు, వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు - మేకలు మృత్యువాత పడటం రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్యా నాయక్, కూన యాదయ్య, కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి, బంగారు గల్లా, లాజర్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, సేవియా నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, రామావత్ గోపాల్, మెగావత్ అర్య, రమావత్ యాది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత

జీవనోపాధి కోల్పోయిన డాక్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల

- రెక్కాడితేగానీ.... డొక్కాడని జీవితాలు శ్రీరాములు
- డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అందెల



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డిజి తాండ పరిధిలోని రైతు డాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడటం, 20పైగా గాయలపాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు డిజి తాండకి వెళ్లి.. డాక్య నాయక్ జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రైతు కీ చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. డాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా దైర్యం గా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్ తో ఫోన్లో మాట్లాడుతూ...డాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా 5 లక్షల ఎక్స్గ్రెషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది... ఆ తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శితో ఫోన్ లో మాట్లాడుతూ జిహెచ్ఎంసి నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి గ్రామ శివారులలో వదులుతుంటే మీ సిబ్బంది మీరు నిద్రపోతున్నారా అని ప్రశ్నించడం జరిగింది. ఈ రోజు కుక్కల దాడి లో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగింది.వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఋతు చక్ర పరిశుభ్రత అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటి దొడ్డి మండలంలోని పాత పాలెం గ్రామంలో బుధవారం తెలంగాణ ఆడపిల్లల సమాఖ్య ఆధ్వర్యంలో ఋతు చక్ర పరిశుభ్రత దినోత్సవ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా సంక్షేమ అధికారి శ్రీమద్ రెడ్డి సునంద హాజరై మాట్లాడుతూ : ప్రతి సంవత్సరం, మే 28న నిర్వహిస్తారు. ఋతు పరిశుభ్రత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం చేస్తారు. యుక్త వయస్సు అమ్మాయిలకు, మహిళలకు ప్రతి నెలా పీరియడ్స్ వస్తాయి. కానీ చాలా మందికి దీనిపై అవగాహన లేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. ఋతు చక్రం సగటున 28 రోజులు ఉంటుంది. సాధారణంగా ఐదు రోజులు అవుతుంది మహిళలకు ప్రతీనెల ఋతుస్రావం అనేది సర్వసాధారణం. ఋతుస్రావం అనేది ఒక సహజమైన ప్రక్రియ. అయితే నెలసరి సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత గురించి చాలా మందికి అవగాహన ఉండదు, కొందరికి ప్యాడ్స్ కూడా అందుబాటులో ఉండవు. ఇది కాకుండా నెలసరి సమయంలో ఆడవారిని దూరంగా ఉంచడం, అంటరాని వారిలా చూడటం, కొన్ని మూఢ నమ్మకాలను పాటించడం కూడా చాలా చోట్ల ఇప్పటికీ గమనించవచ్చు. అలాగే స్త్రీలందరికీ ఋతుక్రమ పరిశుభ్రత చాలా ముఖ్యమైనదని తెలుసు. అయినప్పటికీ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు శుభ్రంగా ఉండరు. దీంతో వారు అనేక తీవ్రమైన అనారోగ్యానికి గురవుతారు. కాబట్టి పీరియడ్స్ సమయంలో పరిశుభ్రత విషయంలో అన్ని జాగ్రత్తలు పాటించాలి. లేదంటే ప్రమాదంలో పడి ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. పాడ్ను కనీసం 8 గంటలకు ఒకసారి కచ్చితంగా మార్చుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం శానిటరీ ప్యాడ్స్ స్నాక్స్ అందజేశారు అదేవిదంగా సమ్మర్ రేమిడియల్ సెంటర్ ను సందర్శించి హాజరు శాతం, పోర్టు పోలియో, ప్రాజెక్ట్ వర్క్స్, సమ్మర్లో ఈ యాక్టివిటీ ద్వారా పిల్లలు తరగతి వారి సామర్థ్యాలు నేర్చుకోవడానికి బాగుంది అని అన్నారు కిశోర బాలికలు రవాణా సౌకర్యం గురించి, ఇంటర్మీడియట్లో పిల్లలకు కేజీవీబీలో హాస్టల్ సీట్ల కోసం పిటిషన్ ఇవ్వడం జరిగింది జిల్లా సంక్షేమ అధికారి సునంద జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, మెడికల్ ఆఫీసర్ సామ్రిన్ , చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ జయన్న, సూపర్వైజర్ నవీన్, ఏఎన్ఎం ఊర్మిళ దేవి, ఎం బి ఎఫ్ మండల్ ఇంచార్జ్ కిరణ్ కుమార్ మరియు సభ్యులు, పంచాయతి సెక్రటరీ, రామాంజనేయులు అంగన్వాడీ టీచర్స్ మరియు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
29 మే 2025


# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల


**ఇంద్రమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ ముఖ్య అతిథిగా కందుల సమత ప్రకాష్**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని పోరండ్ల గ్రామంలో ఈరోజు ఇంద్రమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. ఇంద్రమ్మ ఇళ్ల ద్వారా ఎంతోమందికి స్వంత గృహం కలగడం జరుగుతోంది అనితెలియజేశారు. కార్యక్రమంలో గోవింద్ స్పెషల్ ఆఫీసర్,పెంజెర్ల యాదయ్య మహేశ్వరం మండలం ఎసి సెల్ జనరల్ సెక్రటరీ, మదిలాపురం పాండు ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు, కమిటీ సభ్యులు:బుడుగు కుమార్, ఇరముని మంజుల, మోడీ మంజుల,పెంజెర్ల మలేష్,రాజు స్వర్ణగంటి పంచాయతీ కార్యదర్శి, బుడుగు రాఘవేందర్



గ్రామ శాఖ అధ్యక్షుడు, గూడ దామోదర్ రావు మండలం కురుమ సంఘం ఉపాధ్యక్షుడు, ఎర్ర యాదయ్య, తవిటి పాపయ్య, బుడుగు అంజయ్య, నందిగామ చంద్రశేఖర్, మొడి శేఖర్, జట్ట శ్రీను మాజీ గ్రామ సభ్యుడు అలాగే, మహిళలు గ్రామస్తులు, నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి ఎర్ర నవీన్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల్లో ఆనందోత్సాహాలను కలిగించింది.

# పోడు రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి



**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు ఆదివాసి రైతులను బ్యాంకు చుట్టూ తిప్పుకొని చివరికి పోడు రైతులకు ఎవ్వరికి లోన్ ఇవ్వమన్నారని ఆదివాసి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో వేమనపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట నిరసన చేపట్టి మేనేజర్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షు కార్యదర్శి భాగాల రాజన్న,ఎర్మ పున్నం మాట్లాడుతూ పోడు పట్టాలు కలిగిన ఆదివాసి రైతులకు క్రాఫ్ లోన్ ఇవ్వాలని రెండు సంవత్సరాల కాలంగా బ్యాంకు,ఇతర అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ క్రాఫ్ లోన్ ఇవ్వకపోవడం సరికాదని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్,ఐటీడీఏ పీవో కు తెలపడం జరిగిందని అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అధికారులు స్పందిస్తూ పైనుండి ఆదేశాలు వచ్చాయి. కాబట్టి పోడు రైతులకు క్రాఫ్ లోన్ ఇస్తాము ఒక నెల రోజులు ఓపిక పట్టండి మే నెల మొదటి వారం నుండి క్రాఫ్ లోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు బ్యాంక్ అధికారులు ఏ ఒక్క రైతుకు కూడా క్రాప్ లోన్ ఇవ్వలేదని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా బ్యాంక్ అధికారుల తీరును మార్చుకొని ఆదివాసి పోడు రైతులందరికీ క్రాఫ్ లోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు. ఈ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మర్మల మల్లేశ్వరి,జిల్లా నాయకులు తలండి గంగారం,ఆదివాసి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు-అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్**

**నేటిసాక్షి, రాయికల్ :** ఎన్నికల వరకే రాజకీయాలని, అభివృద్ధి పనుల కోసం తాను ఎవరినైనా కలుస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్ అన్నారు. రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ గ్రామంలో గిరిజన సంక్షేమ మినీ గురుకులం పాఠశాలలో రూ.40 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి రేవంత్ సర్కార్ కట్టుబడి ఉందన్నారు. గిరిజనుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపేందుకు రూ.12వేల600 కోట్లతో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకంను ప్రభుత్వం అమలు చేయనున్నదని తెలిపారు. రాయికల్ మండలం బోర్నపెల్లి, జగన్నాథ్పూర్ గిరిజనుల వంతెన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరౌతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ నిధుల కోసం తాను కేంద్ర మంత్రులతో మాట్లడానని తెలిపారు. ఆర్టికల్ 275 కింద కేంద్రానికి ప్రతిపాదనలు కూడా పంపించామని త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అవుతాయన్నారు . ఈ సందర్భంగా గ్రామస్తులు మినీ గురుకులం ను హై స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని వినతి పత్రాన్ని అందజేయగా ఎమ్మెల్యే అప్గ్రేడ్ కు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు నిరంతరం సేవ



చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని ప్రజలకు అవసరమైన ప్రతి పనికి రాజకీయాలతో సంబంధం లేకుండా అందరినీ కలుస్తూ పనులు చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు, సీనియర్ నాయకులు పడిగల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మల్లయ్య, యం ఏ ముకీద్, దుబ్బ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి గౌడ్,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరుతో కొండ్రికర్లలో సంబురాలు

**కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం తో బుధవారం గ్రామస్తులు సంబురాలు చేసుకున్నారు.**

**నేటి సాక్షి, మెట్ పల్లి :** దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న కొండ్రికర్ల గ్రామస్తుల కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు సంబురాలు జరిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు ల చిత్రపటాలకు గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మంగళవారం బ్రిడ్జి నిర్మాణానికి ఆరు కోట్ల ఎనభై లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం ద్వారా విడుదల చేయించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బ్రిడ్జిని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసిచ్చిన అప్పటి ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతూ ఓట్లు దండుకొని గెలిచాక బ్రిడ్జి నిర్మాణం గురించి ఊసే ఎత్త లేకపోయారని, కేవలం అధికార దాహం కోసమే బాండ్ పేపర్ రాసి ఇవ్వడం జరిగిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గెలుపైన ఓటమైన ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని ఈ నిధుల మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్,రమాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రాధ,కిషన్ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ లు కాశీం, కిస్టగౌడ్,సురేందర్ రెడ్డి,శేఖర్ గౌడ్,రాజేశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసెంట్ భూమేశ్, దేవానందం,భూమచరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**నేటి సాక్షి, జిన్నారం :** జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని ఆయా గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ పరమైన మరమ్మత్తుల కారణంగా గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, దోమడుగు, అన్నారం, ప్రకృతి నివాస్, నల్లవల్లి, జిన్నారం మండలంలోని సోలక్ పల్లి, శివానగర్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమకు సహకరించాలని ఆయన కోరారు.

## అల్లీపూర్లో వ్యక్తి ఆత్మహత్య

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన సిరిపురం శ్రీహరి (47) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో సీలింగ్ ఫ్యాన్కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు ఎస్ఐ సుధీర్రావు తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీహరి ఆర్టీస్టా పని చేస్తూ జీవనం గడుపుతుంటాడని అయితే ఇటీవల తన కూతురు పెళ్లికి ఇతరత్రా ఖర్చులకు అప్పులు తీసుకువచ్చాడని దాంతో అప్పుల బాధతోనే తనువు చాలించాడని మృతుని కుటుంబీకులు ఫిర్యాదు చేసారని ఎస్ఐ తెలిపారు. అప్పులవాళ్ల బాధలు భరించలేక మనస్థాపం చెందిన శ్రీహరి అప్పులు తీర్చ లేనేమోనని మనస్థాపానికి గురై జీవితంపై విరక్తి చెంది బుధవారం ఉదయం ఇంటిలో గల బెడ్ రూమ్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని కొనఊపిరితో ఉండగా కుటుంబసభ్యులు, బంధువులు క్షతగాత్రున్ని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు మృతుని భార్య సిరిపురం అంజలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. శ్రీహరికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారని చెప్పారు.

## జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలలో ధన్వాడ క్రీడాకారునికి కాంక్ష( కంచు) పథకం



**నేటి సాక్షి,నారాయణపేట, మే 28 :** ఈనెల 25 నుండి 28 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అల్ఫన్ అకాడమీ ఇండోర్ సిటీలో జరిగే 31 వ జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల నెట్ బాల్ పోటీలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న ధన్వాడ గ్రామానికి చెందిన కె.శివకుమార్ ప్రతిభ కనబరిచి సెకండ్ రన్నర్ కాంక్ష( కంచు) పథకం సాధించారని శిక్షకులు డా.రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ క్రీడాకారుని విజయం పట్ల ధన్వాడ గ్రామ పెద్దలు క్రీడాభిమానులు అభినందనలు హర్షం వ్యక్తం చేశారు.

## పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో మద్దూరి వరలక్ష్మి మద్దూరి శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సీనియర్ నాయకులు కేజె ప్రసాద్ గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు హైతవాద రాజేందర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ గోల్కొండ శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు మద్దూరి చంద్రయ్య మద్దూరి చంద్రమోహన్ మాధురి పద్మారావు ఎలిటం బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది..

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**నేటి సాక్షి, నారాయణపేట, మే 28 :** రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అవకాశం కల్పించాలని బిసి జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో బిసి జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లను స్థానిక సంస్థల (సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ మున్సిపల్ కార్పొరేషన్) లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలి ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



# పర్యావరణ పరిరక్షణలో ఎన్జీవోల పాత్ర కీలకం

## అంతర్జాతీయ సదస్సులో పర్యావరణవేత్త పిట్టల రవిబాబు



**నేటి సాక్షి-బికనేర్ :** పర్యావరణ, వన్యప్రాణుల సంరక్షణలో ఎన్జీవోల పాత్ర అత్యంత కీలకమని పర్యావరణవేత్త పిట్టల రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్‌లోని బికనీర్ మహారాజ గంగా సింగ్ వర్సిటీలో 'స్థిరమైన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలో ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు తెలంగాణ నుంచి ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ (వోల్స్-ఎన్జీవో) సంయుక్త కార్యదర్శిగా పర్యావరణవేత్త పిట్టల రవిబాబు హాజరయ్యారు. నేషనల్ పానెల్ ఆఫ్ స్పీకర్స్‌లో ఒకరిగా ఆయన ప్రసంగించారు. 'పర్యావరణ విద్య, అవగాహన, పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణలో ఎన్జీవోల పాత్ర' అనే అంశంపై రవిబాబు పేపర్ సబ్మిట్ చేశారు. పరిమితమైన వనరులను వినియోగించుకుని, అపరిమితమైన ఆర్థిక వృద్ధిని సాధించే దిశగా ఆలోచన చేయాలన్నారు. అంతర్జాతీయ సదస్సులో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కీలకమైన విషయాలపై ప్రసంగించడం తనకు సంతోషాన్ని కలిగించిందని పిట్టల వెల్లడించారు. ఇందుకు అన్నివిధాలా సహకరించిన ఔల్స్ ఎన్జీవో వ్యవస్థపాక అధ్యక్షుడు ఇందారం నాగేశ్వర్‌రావుకు, వ్యవస్థపాక కార్యదర్శి చెల్పూరి శ్యామ్ సుందర్‌కు, ఈ అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానించిన సదస్సు ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పర్యావరణ టాక్సికాలోజిస్ట్, ఆర్.ఆర్.సీ. అల్వార్, రాజస్థాన్ ప్రొ.మమతాశర్మకు, తనకు ఆతిథ్యమిచ్చిన సదస్సు చైర్ పర్సన్, పర్యావరణ శాస్త్ర విభాగ అధిపతి, డీన్ ఫాకల్టీ అఫ్ సైన్స్, మహారాజ గంగా సింగ్ యూనివర్సిటీ, బికనిర్ ప్రొ.అనిల్ కుమార్ చ్ఛాంగానికి ధన్యావాదాలు తెలిపారు. తనతో పాటు సదస్సులో పాల్గొన్న శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, సహకరించిన అందరికీ రవిబాబు థాంక్స్ చెప్పారు. సదస్సు నిర్వాహకులు తమ రాజస్థానీ సంస్కృతిలో తనను సత్కరించినందుకు సంతోషం కలిగిందని చెప్పారు. కాన్ఫరెన్స్ జాతీయ ప్యానలిస్టుగా పరిశోధనా పత్రాలను సమర్పించిన ముఖ్య వక్తలు, ప్రతినిధులను తాను సత్కరించినట్లు పేర్కొన్నారు.

## శుభకార్యానికి హాజరైన పులివర్తి సుధా రెడ్డి

### బి.త్రేచిత చిన్నారిని ఆశీర్వదించిన పులివర్తి సుధా రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చిన్నగొట్టిగల్లు, చంద్రగిరి నియోజకవర్గం, చిన్నగొట్టిగల్లు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి కుమార్తె బి.త్రేచిత చిన్నారి వారి నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మురళి కుమార్తె యుక్తవయస్సులోకి అడుగుపెట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల సమక్షంలో వేడుక నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన పులివర్తి సుధా రెడ్డి బి.త్రేచిత చిన్నారి సుఖ సంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.అంతకుముందు, పులివర్తి సుధా రెడ్డి వేడుకకు విచ్చేసిన వారందరినీ ఆప్యాయంగా పేరుపేరునా పలుకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

### పేట .జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధిఖారి కజ్జం ఉమాపతి



**నేటి సాక్షి,నారాయణపేట మే 28 :** జిల్లాలోని 2025-26 విద్యా సం.గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కొరకు నూతన, రెన్యువల్ కొరకు స్కూల్ యాజమాన్యం వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధిఖారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ యాజామాన్యం వారు తమ దరఖాస్తులను తేది.31.05.2025లోగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

## రిటైల్ డీలర్ షాప్ ల ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి, కొడిమ్యాల 28.మే :** కొడిమ్యాల మండలం లో జిల్లా వ్యవసాయ అధికారి V.భాస్కర్. F I V E S (Fetilizer verification) లో భాగంగా తిప్పాయపల్లి కోడిమ్యాల కోనాపూర్ లలో రిటైల్ డీలర్ షాప్స్ ని సందర్శించడం జరిగింది. సీడ్ స్టాక్ అలాగే ఫెర్టిలైజర్ స్టాక్ ను, రిజిస్టర్ లు అలాగే సీడ్ గోడౌన్ లను వెరిఫై చేశారు. వానకాలం సీజన్ స్టార్ట్ అవుతున్నందున డీలర్స్ అందరూ స్టాక్ అప్డేట్ చేయాలని , అలాగే నకిలీ విత్తనాలను అమ్మినట్లు తేలితే సీడ్ యాక్ట్ 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందరూ స్టాక్ బోర్డ్ , ధరల పట్టికలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలపడం అయినది. అలాగే సీడ్, ఫెర్టిలైజర్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకుని, సీజన్ పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలి అని రైతులకు తెలపడం అయినది. దీనిలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి పాల్గొనడం అయినది.

## రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన....



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్: (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని లలిత హాస్పిటల్లో చికిత్స పొందుతున్న తండ్రియాల గ్రామానికి చెందిన కాంతవ్వకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ పట్టణానికి చెందిన కోరుట్ల లారీ అసోసియేషన్ కు చెందిన మహమ్మద్ వాజిద్ ని సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి మెట్ పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. వాజిద్ సమయంతో సంబంధం లేకుండా ఎక్కడైనా, ఎవరికైనా ఎమర్జెన్సీ అని సమాచారం తెలపగానే వెంటనే స్పందిస్తారు. ఆయన ఇప్పటికే 3 సార్లు రక్తం ఇచ్చారు, అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన వాజీద్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## కరీంనగర్ జిల్లా విద్యాధికారిగా డైట్ ప్రిన్సిపల్ నియామకం



**నేటి సాక్షి ప్రతినిధి (కరీంనగర్) :** కరీంనగర్ జిల్లా నూతన విద్యాధికారిగా (పూర్తి అదనపు బాధ్యతలు) డైట్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ మొండయ్య గారు బుధవారం రోజున జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గత డీఈఓ ను కలెక్టర్ సరెండర్ చేయడంతో పాటు మొండయ్య గారిని పూర్తి అదనపు బాధ్యతలతో కూడిన డిఇఓ గా నియామకం చేశారు. నూతన డీఈవోగా నియామకమైన సందర్భంగా ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి, మర్రి జైపాల్ రెడ్డి, టి పి ఆర్ టి యు బాధ్యులు గోనె శ్రీనివాస్, కేతిరి తిరుపతిరెడ్డి తెలంగాణ టీచర్స్ యూనియన్ బాధ్యులతో పాటు పలువురు సంఘ నాయకులు అభినందనలు తెలియజేశారు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్



**నేటి సాక్షి- మేడిపల్లి దుమాల అనీల్ మే 28 :** బుధవారం రోజున తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాల పంపిణీ వేములవాడ నియోజక వర్గం లో జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలం మరియు భీమారం మండలం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న లబ్ధిదారులు మాట్లాడుతూ సొంతింటి కల నెరవేరుతుందని ఆనందం వ్యక్తం చేశారు వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం P N R గార్డెన్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మేడిపల్లి మండలంలో సాంక్షన్ అయినవి 246 ఇందులో మంజూరి పత్రాలు పంపిణీ చేసినవి 154 మరియు భీమారం మండలం 151 సాంక్షన్ అయినవి ఇందులో మంజూరు పత్రాలు పంపిణీ చేసినవి 128 వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకి అందజేశారు పంపిణీ పాత్రలు తీసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో కోరుట్ల మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు జివాకర్ రెడ్డి శ్రీనివాస్ మేడిపల్లి మండల్ భీమారం మండల్ ఎమ్మార్వోలు. ఎంపీడీవోలు సంబంధిత అధికారులు ఏఎంసీ చైర్మన్ వైస్ చైర్మన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టండి

- నగరపాలక సంస్థ పనితీరు భేష్.
- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ పనితీరు భేషుగ్గా ఉందని, యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి సంస్థ కమిషనర్ అండ్ డైరెక్టర్ సంపత్ కుమార్ అన్నారు. బుధవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన ఆర్.డి, విశ్వనాథ్ తో కలసి వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధి, విభాగాలు, విధులు, తదితర విషయాలను కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో అన్ని విభాగాల పనితీరును అభినందించారు. మరింత మెరుగ్గా పలితాలు వచ్చేలా పనిచేయాలని అన్నారు. నగరంలో వందశాతం ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో దోమలు పెరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. పన్నుల వసూళ్లలో మరింత వేగం పెంచాలని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో విద్యుత్ ఛార్జీలు తగ్గేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల మరమ్మత్తులు, డీజిల్ వినియోగం తగ్గేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నైట్ షెల్టర్ నిర్వహణ బాగా ఉండేలా చూడాలి. టౌన్ ప్లానింగ్ విభాగం పక్కా ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ కు ఆదాయం వచ్చే అన్ని మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డీసీపీ మహాపాత్ర, మేనేజర్ హాసీమ్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి. ఈ.లు, ఏసిపి లు,తదితరులు ఉన్నారు.

# పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి,నారాయణపేట, మే 28 :** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి నారాయణపేట జిల్లా పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో 06 చెక్ పోస్టులు, 01 అంతర్ జిల్లా చెక్ పోస్ట్ మొత్తం 07 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... 24x7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశు సంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో పని చేస్తారని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు భద్రత చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఇప్పటికే 07 అవి: 1) జలాల్పూర్ చెక్పోస్ట్, 2) కాన్ కుర్తి చెక్ పోస్ట్, 3) చేగుంట చెక్పోస్ట్, 4) కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్, 5) ఉజ్జెల్లి చెక్పోస్ట్, 06) సమస్త పూర్ చెక్పోస్ట్, 07) లాల్కోట చెక్పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు.ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు,దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో తమ పండుగలను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
29 మే 2025


# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటాం

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్



**నేటి సాక్షి ప్రతినిధి,చేవెళ్ల(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం శంకర్పల్లి మండల కమిటీ అధ్యక్షుడు బోడ మల్లేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడం కోసం శంకర్పల్లి మండల పరిధిలోని దోబీ పెట్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని అమలు చేయాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని,ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేల మందితో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి తదితర పనిముట్లు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి శంకర్పల్లి మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలపై తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు మాట్లాడడం లేదని అన్నారు కేంద్రం మెడలు వంచి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో లిసీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు రవి రాములు బాల్ రెడ్డి వెంకటేశం ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి




## నారాయణపేట జిల్లా అధికారులకు ఎంపీ డీ.కే. అరుణమ్మ దిశా. నిర్దేశం

**నేటి సాక్షి, నారాయణపేట, మే 28 :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయి-ంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులందరికీ ఆయా పథకాలను లబ్ధి చేకూర్చాలని పాలమూరు ఎంపీ, దిశ కమిటీ చైర్ పర్సన్ డీ.కే. అరుణ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా అభివృద్ధి,సమన్వయ మరియు పర్య వేక్షణ కమిటీ (దిశ) రెండవ సమావేశానికి పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి సమావేశంలో సమీక్షించారు. మొత్తం 46 ప్రభుత్వ శాఖల పరిధిలో కేంద్ర ,రాష్ట్ర నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎంపీ డీకే అరుణ జిల్లా అధికారులతో సుధీర్ఘంగా చర్చించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లోటు పాట్లు ఉంటే సరి చేసుకుని పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. కాగా సమావేశంలో మొదటగా జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి 2020 - 21 నుంచి 2024 - 2025 వరకు కేంద్రం నుంచి జిల్లాకు మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్.ఎఫ్. సీ నిధుల వివరాలను వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ వైద్య శాఖ నివేదిక లో భాగంగా జిల్లాకు విధించిన ఏ ఎన్ సీ, ఇమ్యూనైజేషన్, ఫ్యామిలీ ప్లానింగ్ స్టేరిలైజేషన్, ప్రసవాల టార్గెట్లు, అచివ్ మెంట్ల గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డీ కే అరుణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ చూపుతోందని, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ఆశా, ఏ ఎన్ ఎం లు, మహిళా సంఘాల సభ్యులు మహిళలకు అవగాహన కల్పించి స్క్రీనింగ్ చేసుకునేలా చూడాలన్నారు. ముందస్తుగా ఏదైనా రుగ్మత తెలిస్తే నివారించవచ్చన్నారు. ప్రభుత్వాలు ఏం పథకాలు అమలు చేస్తున్నాయో క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరేలా తెలియజేయాలన్నారు. మనం ఏం చేస్తున్నాం! . ఎంత వరకు చేశాం..!!ఎంత సక్సెస్ అయ్యామో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ జిల్లాలో పీఎం కిసాన్ యోజన పథకం కింద అర్హత కల్గిన 74,495 మంది రైతు కుటుంబాలకు 324.6074 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. భారత ప్రభుత్వం ద్వారా 2024 - 25 కు జిల్లా రైతులకు రూ.138.92 లక్షల సబ్సిడీ తో 1424056 బస్తాల ఎరువులను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడ్రనైజేషన్ ప్రోగ్రామ్ అమలు గురించి అధికారి శ్రీధర్ తెలియజేశారు. ప్రస్తుతం భూ భారతి అమలు చేయడం జరుగుతోందని, ల్యాండ్ రికార్డ్స్ పరంగా మరింత పారదర్శకత ఉండబోతుందన్నారు. ఇక డీ ఆర్ డీ ఏ మొగులప్ప మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గురించి వివరిస్తూ.. జిల్లాలో మొత్తం 1.10 లక్షల జాబ్ కార్డులు జారీ చేయడం జరిగిందని, అందుకు గాను 2.01 లక్షల మంది కూలీల సంఖ్య ఉందని, 2025- 26 లేబర్ బడ్జెట్ 12.24 లక్షల పని దినాలు ఉండగా, ఈ నెల 22 వరకు 5.15 లక్షల పని దినాలు కల్పించినట్లు వివరించారు. 2025 -26 ఈ నెల 22 వరకు అయిన ఖర్చు రూ.13.38 కోట్లు కాగా కూలీల వేతనాలు రూ.12.43 కోట్లు గత ఏప్రిల్ 14 వరకు అందజేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ప్రతీ గ్రామంలో మరుగు దొడ్ల ను నిర్మించాలని, స్థలం లేని వారికి కమ్యూనిటీ మరుగు దొడ్లు నిర్మించి ఇవ్వాలని ఎంపీ అరుణ సూచించారు. నారాయణ పేటను ఓ డీ ఎఫ్ జిల్లాగా మార్చాలన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ నర్వ మండలంలో ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, ప్రాథమిక మౌలిక సదుపాయాలు మరియు సామాజిక రంగాలకు సంబంధించిన ఐదు అంశాలలో కీలక పనితీరు సూచికల పనితీరు ఆధారంగా నీతి ఆయోగ్ డిసెంబర్ త్రైమాసిక డెల్టా ర్యాంకింగ్ను విడుదల చేసిందనీ, పనితీరు ఆధారంగా నర్వ జాతీయ స్థాయిలో 3వ ర్యాంకును సాధించిందని, దాని కోసం నర్వ బ్లాక్లోని కీలక పనితీరు సూచికలను మెరుగుపరచడానికి నీతి ఆయోగ్ 1.5 కోట్ల రూపాయల అవార్డును మంజూరు చేసిందని అధికారి బాలాజీ వివరించారు. ఆ నిధులతో నర్వ మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు మరియు కేజీబీవీలకు సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నీతి ఆయోగ్కు ప్రాజెక్ట్ ప్రతిపాదనను సమర్పించడం జరిగిందని సమావేశంలో తెలిపగా.. ఉపాధి హామీ పథకం లోనూ అంగన్ వాడీ, పాఠశాలల్లో మరుగు దొడ్ల ను నిర్మింప చేయాలని ఎంపీ సూచించారు. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమంలో భాగంగా సెర్ప్ గురించి డీపీఎం జయన్న మాట్లాడుతూ జిల్లాలో 26825 వృద్ధాప్య, 30,700 వితంతువు, 10075 దివ్యాంగుల, 2593 చేనేత, 913 కల్లు గీత, 1177 బీడీ కార్మికుల, 3198 ఒంటరి మహిళల, 165 ఫైలేరియా, 49 డయాలసిస్ పింఛన్లగాను ప్రతి నెలా మొత్తం రూ.18.96 కోట్ల పింఛన్లు అందజేయడం జరుగుతో%శీ%దన్నారు. అలాగే జిల్లాలో ఒక జిల్లా మహిళా సమాఖ్య, 11 మండల మహిళా సమాఖ్యలు, 353 గ్రామ సంఘాలు, 8146 స్వయం సహాయక సంఘాలు, 90725 స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారని వివరించారు. పీ ఎం జి ఎస్ వై పథకంలో 11 పనులకు రూ. 40.72 కోట్లు మంజూరు కాగా 8 పనులకుగాను 25.78 కోట్లు ఖర్చు అయ్యాయని, 39.64 కిలో మీటర్ల బీటీ రోడ్లు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా 3 పనులు ప్రగతిలో ఉన్నాయని పి ఆర్ ఈ ఈ హీర్యా నాయక్ తెలిపారు. నారాయణపేట నియోజక వర్గంలోని ధన్వాడ మండలంలోనీ తండాలలో బీటీ రోడ్లు నిర్మించ లేదని, వాటికి ప్రతిపాదనలు తయారు చేసి తనకు పంపించాలని ఎంపీ సూచించారు. అలాగే గ్రామాల్లో వేసిన చోటే సీసీ రోడ్లు వేయకుండా ఎక్కడ అవసరమో అక్కడే వేయాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 500 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు%శీ%డగా 52,667 మంది విద్యార్థులకు గాను మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందనీ డీ ఈ వో గోవింద రాజులు తెలిపారు. అలాగే సమగ్ర శిక్షా అభియాన్ ఎన్ రోల్ మెంట్ పెంచడం బాలికల డ్రాఫ్ అవుట్ రేట్ ను తగ్గించడం లక్ష్యంగా జిల్లాలో 11 కేజీబీవిలని ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో 3,453 బాలికలు చదువు కుంటున్నారని, 8 కేజీబీవి లలో ఇంటర్ మీడియట్ తరగతులను కొనసాగిస్తున్నట్లు డీఈఓ చెప్పారు. పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం నిధులతో కొనసాగుతోందని ఆయన తెలిపారు. వీటితో పాటు జిల్లాలో మొదటి దశలో 12 పాఠశాలలు పీఎం శ్రీ కింద ఎంపిక అయ్యాయని, రెండో దశలో 7 పాఠశాలలు ఎంపిక అయ్యాయని, మూడో విడతలో మరో 20 పాఠశాలల ప్రతిపాదనలు పంపించడం జరిగిందని డీఈఓ తెలపగా, స్పందించిన ఎంపీ రెండో దశలో పాఠశాలల సంఖ్య ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. పీఎం శ్రీ కింద ఎంపికైన పాఠశాలలో ఏఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారో ఆయా పాఠశాలలపై చేసిన డాక్యుమెంటరీని తనకు పంపించాలని ఎంపీ డీ కే అరుణ డీఈఓను ఆదేశించారు. ఈ వేసవిలో జిల్లాలో విద్యార్థులకు 50 సమ్మర్ క్యాంప్ లు కూడా నిర్వహించినట్లు డీఈఓ చెప్పారు. జిల్లాలోని మక్తల్ లో రాత్రి పూట ఇసుక అక్రమ రవాణా పై ఎంపీ అరుణ గనుల శాఖ అధికారి పై అసహనం వ్యక్తం చేశారు. అలాగే మక్తల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ పై హోటల్, టాయిలెట్ బ్లాక్, ఇతర దుకాణాల నిర్మాణానికి ప్రతిపాదించడం పై ఎంపీ మున్సిపల్ కమిషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న చెరువు కట్ట పై ఎవరైనా దుకాణాలు, హోటల్ లు నిర్మిస్తారా ? అసలు ఎలా అనుమతి ఇస్తారని కమిషనర్ ను ఆమె నిలదీశారు. అక్కడ చిన్న పార్కు, లేదా గ్రీనరీ నీ ఏర్పాటు చేయాలని అలా కాకుండా వ్యాపార సముదాయాలను నిర్మించడం సబబు కాదన్నారు. మక్తల్ పట్టణంలో మరుగుదొడ్లు నిర్మించేందుకు ఖాళీ స్థలాలు లేవా అని ప్రశ్నించారు. అసలు చెరువే రోడ్డుకు అనుకుని ఉందని, భారత్ మాల వస్తే రోడ్డు చెరువు పక్కనే అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు ఒకవేళ ప్రతిపాదించినా.. అది సాధ్యం కాదని అధికారులు నిర్మొహమాటంగా చెప్పాలని ఆమె తెలిపారు. జిల్లాలో వేరు శెనగ దిగుబడిని పెంచేలా అధికారులు రైతులను ప్రోత్సహించాలని, నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలని ఎంపీ సూచించారు. ఇంకా సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్, మిషన్ భగీరథ, జిల్లా పౌర సరఫరాల శాఖ, జీ ఎం డి ఐ సి, నాబార్డు, పశుసంవర్ధక శాఖ, భూగర్భ జలవనరుల శాఖ, జిల్లా మార్కెటింగ్ శాఖ, చీఫ్ ప్లానింగ్, హార్టికల్చర్, నీటిపారుదల శాఖ, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, డిస్టిక్ సర్వే ల్యాండ్, పోస్టల్, జిల్లా పరిషత్, అడిట్ ఎడ్యుకేషన్, ఎల్ డి ఎం, డీఎఫ్ఓ, డి వై ఎస్ ఓ, చేనేత జౌళి శాఖ, పబ్లిక్ హెల్త్, మున్సిపల్, మెప్మా, మత్స్యశాఖ, గ్రిడ్, ట్రైబల్ వెల్ఫేర్, వైద్య విధాన పరిషత్, జిల్లా ఆస్పత్రి - ప్రిన్సిపల్ మెడికల్ కాలేజ్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ల నివేదికపై ఎంపీ డీ కే అరుణ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, డీ. ఎఫ్.వో అరవింద్, ఆర్డీఓ రామచంద్రనాయక్, జెడ్పీ సీఈవో శైలేష్ కుమార్, దిశ కమిటీ సభ్యులు లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్, పాండు నాయక్, కిరణ్, పడాకుల శ్రీనివాసులు, బలరాం రెడ్డి, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**నేటి సాక్షి.కొడిమ్యాల 28.మే :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బుధవారం కొడిమ్యాల మండలంలో 436 ఇళ్లకు 23 కోట్ల 80 లక్షల రూపాయల విలువ గల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతు. పేదలకు సొంతింటి కల సహకారం అందించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇళ్ల నిర్మాణ స్థాయి నుంచి బేస్మెంట్ తర్వాత లక్ష. గోడలు పూర్తయ్యాక లక్ష ఇరవై ఐదు వెయ్యిలు స్లాబ్ తర్వాతలక్ష డెబ్బై ఐదు వేలు. ఇల్లు మొత్తం పూర్తయ్యాక లక్ష రూపాయలు అందించనున్నారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్. జగిత్యాల ఆర్డీవో. ఇందిరమ్మ ఇళ్ల నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మెట్పల్లి ఆర్డీవో. మండల ఎంపీడీవో. ఎమ్మార్వో. అధికారులు. మాజీ సర్పంచులు. మండల కాంగ్రెస్ నాయకులు. ప్రజలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు ఉచిత వైద్య శిబిరం




**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వారు నగరం లోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో వికలాంగుల కోసం బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కె. అనిత రెడ్డి (అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వ విద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు, వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు) హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో మెడికవర్ హాస్పిటల్కు చెందిన ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జన్నాత్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని సేవలు అందించారు. మెడికవర్ యాజమాన్యం తరపున ఉచితంగా పండ్లు, మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. అనిత మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా డాక్టర్లు మరియు సిబ్బంది చూపిన కృషి అభినందనీయని అన్నారు. మెడికవర్ హాస్పిటల్ ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందుండడం హర్షణీయ విషయం అని పేర్కొన్నారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని మెడికవర్ యాజమాన్యాన్ని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 70 మంది మానసిక వికలాంగులకు ఉచిత పరీక్ష నిర్వహించి మందులు అందజేశారు.

## పర్వతగిరి లో దొంగనోట్ల కలకలం



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో దొంగ నోట్ల చలామణి వ్యవహారం కలకలం సృష్టిస్తోంది. మండల కేంద్రానికి చెందిన దుర్గా శ్రీ వైన్ షాప్ లో గుర్తు తెలియని వ్యక్తులు మద్యం కొనుగోలు చేసారు. వారు ఇచ్చిన డబ్బుల్లో దొంగ నోటు వచ్చినట్లు మీడియా కు తెలిపి మండల ప్రజలు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలంని షాప్ నిర్వాహకులు సూచించారు. తన వ్యాపారంలో వచ్చిన డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళ్లగా బ్యాంకు అధికారులు దొంగ వంద రూపాయల నోట్లు 2,500 వందల రూపాయల నోట్లు గుర్తించినట్లు తెలిపారు. దొంగ నోట్లు మండలంలో చలామణి చేస్తున్నారనే వ్యవహారం మండలంలో కలకలం సృష్టించింది.

## అధిక రుసుములు వసూలు చేయకూడదు



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ ఖిలా వరంగల్ మండలాల్లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి మీసేవా కేంద్రాల ద్వారా నిర్వహించే కార్య కలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీసేవ కేంద్రాలు పారదర్శకంగా పని చేయాలని, మీసేవ కేంద్రాలు నిబంధనలు అతిక్రమించి అధికంగా వసూళ్లకు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీ సేవా కేంద్రాలలో పౌరులకు స్పష్టంగా కనిపించేలా పౌర సేవల చార్ట్ను స్థానిక తహశీల్దార్, ఈ జిల్లా మేనేజర్, సంప్రదింపు వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ మార్గ దర్శకాలను పాటించాలని, అనధికార ప్రదేశాలలో మీసేవా కేంద్రాలను నడపవద్దని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మీసేవ కేంద్రాల నిర్వాహకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

### అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :**హనుమకొండ లో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. బుధవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని పాత ఆర్ అండ్ బీ క్వార్టర్స్ భవన సముదాయం ఆవరణలో ప్రతిపాదిత 33/11కె వి సబ్ స్టేషన్ ఏర్పాటు కు ఆర్ అండ్ బీ, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. స్థల విస్తీర్ణం, భవన వివరాలను ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్థలానికి సంబంధించిన మ్యాపును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, డీఈ సాంబరెడ్డి, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**నేటి సాక్షి, నారాయణపేట,మే 28 :** నారాయణపేట జిల్లా, నారాయణపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు గారిహో102వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించి.ఆ తరువాత ఆ మహనీయుడు పేరు మీద శక్తిపీఠం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది పేద ప్రజల ఆకలి తీరుస్తూ ఆ యుగపురుషుడు చేసిన అభివృద్ధిని వివరిస్తూ సినిమా రంగమైన,హోరాజకీయమైనా తనకు తానే చాటి అని చాటి చెప్పిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు గారు అని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నారాయణపేట నియోజకవర్గంహోఆడహాక్ కమిటీ సభ్యుడు రాఘవరావు చౌదరి, రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్, నాయకులు మహేందర్ శెట్టి, భీమన్న, వృద్ధినారాయణ,యాబన్న చౌదరి,పెంటప్ప, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ మే 28:** అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే బుధవారం తక్కెళ్లపాడు గ్రామ శివారులో అక్రమముగా ఇసుకను తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు తక్కెళ్లపాడు గ్రామ శివారులో పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లగా ట్రాక్టర్ లో ఇసుక నింపుకొని వస్తూ పోలీస్ వారిని చూసి ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ ను వదిలి పారిపోయినారని అట్టి ట్రాక్టర్ నెంబర్లు చూడగా టీఎస్ 05 యూసి 3533,ట్రాలీ టీఎస్ 05 యూసి 35334 గా కలదు ట్రాక్టర్ డ్రైవరు యాజమాని వివరాలు తెలుసుకునగా తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన మచ్చ రాంబాబు మరియు చౌగాని సతీష్ గా తెలుసుకున్నట్లు అట్టి ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ మరియు యాజమానిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు

# చినుకుల్లోనే..చివరి మజిలీ!

### శ్మశానం లేక రోడ్డుపైనే అంత్యక్రియలు



**నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో చీఫ్ (రాధారపు నర్సయ్య):** అదో మారుమూల పల్లె.!ఆ ఊరిలో ఓ పెద్దావిడ కాలం జేసింది.! బంధుమిత్రులు వచ్చాక.. వారంతా అంత్య క్రియలకు బయలుదేరారు.! అంతలోనే జోరు వాన.!! చివరికి ఏం చేశారంటే.. నిర్మల్ జిల్లా తానూరు మండ లం ఝురి(బి) గ్రామంలో స్మశానం లేకపోవడంతో ఓ కుటుంబం రోడ్డుపై అంత్యక్రియలు నిర్వహించవలసి వచ్చింది. జోరు వర్షంలో మృతదేహాన్ని కాపాడుకోవడంలో నానాకష్టాలు పడ్డారు. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాలలోని మౌలిక సదుపాయాల లోపాన్ని వెల్లడిస్తుంది. అధికారులు స్మశానం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### అందరికీ.. ఆఖరి మజిలీ.. శ్మశానమే.!

పేదోడైనా.. పెద్దోడైనా.. ఉన్నోడైనా.. లేనోడైనా.. చివరికి చేరాల్సింది కాటికే.!కాటిలో బూడిదై ఏటిలో కలిసే మనిషి చివరి మజిలీ అదే.! కానీ.. ఆ ఆఖరి మజిలీ చేరే చోటే లేకపోతే.? నడి రోడ్డే ఆఖరికి మజిలీకి నిలయంగా మారితే.? ఆ కష్టాలు ఇలాగే ఉ ంటాయేమో..? వర్షంలో తడుస్తూ కట్టె కాలే దారి లేక వరుణుడిని కాసేపు శాంతించమని కన్నీటితో వేడుకుంటూ అంత్యక్రియలు చేసేందుకు ఎదురు చూడక తప్పదేమో.!? ఇలాంటి ఘటనే నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝురి (బి) గ్రామంలో చోటు చేసుకుంది.! ఝురి(బి) గ్రామానికి చెందిన పోసాని బాయి (53) అనే వృద్దురాలు అనారోగ్యంతో మృతి చెందింది. సాంప్రదాయ ప్రకారం మృతురాలిని అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు స్మశానానికి బయలు దేరారు. కానీ అక్కడ ఎలాంటి వసతులు లేకపోవడంతో నడి రోడ్డు పైనే అంత్యక్రియలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. చితిని పేర్చి కుటుంబ సభ్యుల చివరి చూపుకోసం పోసాని బాయి మృతదేహాన్ని ఉంచారు. అంతలోనే జోరున వర్షం కురవడంతో ఆఖరి మజిలీ కష్టాలు తారస్థాయికి చేరాయి.

### శవం తడవకుండా..శానా కష్టాలు.!

భారీ వర్షంలో మృతదేహాన్ని తడవకుండా ఉంచేందుకు నానా తిప్పలు పడ్డారు బంధువులు.వర్షం ఎంతకు తగ్గకపోవడంతో అంత్యక్రియల కోసం పేర్చిన చితిపై పెద్ద 'తాటిపత్రి కవర్ల'ను కప్పి బంధువులంతా మృతదేహం చుట్టు చేరి ఆ జోరు వానలోనే తడుస్తూ ఉండిపోయారు. మూడు గంటల విరామం తర్వాత వర్షం తగ్గడంతో ఇలాంటి కష్టం పగోడికి కూడా రావొద్దు భగవంతుడా అంటూ ఆఖరి కార్యక్రమాలు ఎట్టకేలకు పూర్తి చేశారు కుటుంబ సభ్యులు.

### సర్కారు సార్లు..స్పందించేనా.?

ఇప్పటికైనా అధికారులు స్పందించి శ్మశాన నిర్మాణం చేపట్టి ఇలాంటి కష్టాలను తీర్చాలని.. సరైన సదుపాయాలు కల్పించాలని ఝురి గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ

- లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాలపై సంపూర్ణ శిక్షణ
- జూన్ 2 నాడు యువ వికాసం లబ్ధిదారులకు పోసిడింగ్స్ పంపిణీ



**నేటి సాక్షి - జగిత్యాల :**'రాజీవ్ యువ వికాసం' పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..**

గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు.యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ధి పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

**బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ**

రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్ధిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్ధిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారుప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు.

**ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ..**

6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం



హైదరాబాద్ బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో ఏర్పాటు చేసిన గురుకుల అవార్డుల ప్రధాన ఉత్సవం కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**నేటి సాక్షి/ఉమ్మడి వరంగల్ :** హైదరాబాద్ సోషల్ వెల్ఫేర్ గురుకులాల విద్యార్థులకు అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... చీకట్లు కమ్ముకున్న పేద బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేది చదువు ఒకటే అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అంబేద్కర్ అందించిన గొప్ప వరం రాజ్యాంగం అన్నారు. అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ టూ సొసైటీ ని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతి ఒక్కరు తిరిగి సమాజంలోని అన్ని వర్గాల ప్రజల కోసం కృషి చేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలోని విద్యా వ్యవస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా విద్యార్థులు నిలవాలని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో 55 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను 11 వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. టాలెంట్ ఎవరి సొత్తు కాదని కష్ట పడి చదివితే ప్రతి ఒక్కరికి విజయం సాధ్యమవుతుంది అన్నారు. మట్టిలో మాణిక్యాల్లా చదువుల్లో అత్యంత ప్రతిభ కనబరుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. టార్గెట్ యాక్షన్ ప్లాన్ తోనే గమ్యానికి చేరుకోవాలని అన్నారు. దళిత బహుజన మేధావులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న అతిపెద్ద మహమ్మారి డ్రగ్స్ అన్నారు. ప్రస్తుత కాలంలో మాదక ద్రవ్యాలు పాఠశాలల్లోకి ప్రవేశించాయని, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మీ చుట్టూ ఉన్నవారు మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే వారిని అందులో నుంచి బయటపడే విధంగా విద్యార్థులు మీ వంతు సహాయం అందించాలన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
29 మే 2025
16

# లబ్ధిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్షణ






**రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం**

**నేటి సాక్షి /ఉమ్మడి వరంగల్ :**రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేసి పక్కాగా గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు.

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,**

గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పోందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పని చేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.

**బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,**

రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు.

**ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ,**

6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పోందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు. ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్




క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇన్చార్జి అదనపు కలెక్టర్ లు వైవి గణేష్, మేన శ్రీను, ఈ డి ఎస్సి కార్పొరేషన్ బాలరాజు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి దశ దిశ మార్పుకు శ్రీకారం

- కార్యకర్తలే అధిష్టానం గా వెలుగొందుతున్న ఏకైక పార్టీ టిడిపి మాత్రమే
- బాబు గారి ఆధ్వర్యంలో పారిశ్రామిక రంగం కొత్త పుంతలు తొక్కనుంది
- మహానాడులో సీఎం గారి ప్రసంగంతో పార్టీ కార్యకర్తల్లో నయా జోష్
- తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తెలుగుజాతి దశ దిశ మార్చే సత్తా కేవలం సీఎం చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యమని తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. కడపలో జరుగుతున్న మహానాడు రెండవ రోజు సభ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మరోమారు టిడిపి జాతీయ అధ్యక్షులుగా సీఎం చంద్రబాబు నాయుడు గారు ఎంపిక కావడం తెలుగు జాతి గర్వించదగ్గ విషయం అన్నారు. 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి అధినేతగా ఆయన చేస్తున్న సేవ అజరామరం అని కొనియాడారు. పార్టీ కార్యకర్తలే టిడిపి అధిష్టానంగా భావించే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనని చెప్పారు. గత కొన్నేళ్లుగా ప్రారంభానికి నోచుకోని కడప స్టీల్ ప్లాంట్ పది రోజుల్లో ప్రారంభించి మూడు వేల మందికి ఉపాధి కల్పిస్తానని గర్వంగా ప్రకటించిన ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేస్తానని సీఎం చంద్రబాబు నాయుడు గారు ప్రకటించడం పరిణామన్నారు. ఇది రాష్ట్ర నిరుద్యోగ యువతకు శుభవార్తగా ఆయన ప్రకటించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు గారి పాలన కొనసాగుతుందని తెలిపారు. గురువారం జరగబోయే మహానాడు చివరి రోజున కనీ విని రీతిలో సుమారు పది లక్షల వరకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరవుతారని తెలిపారు

# బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి

**మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి కలెక్టరేట్ మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ బ్యాంకు అధికారులను కోరారు.బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లాలోని బ్యాంకు అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత బ్యాంకు అధికారులతో కలిసి కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ పర్చువల్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడుతూ మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు వారు మంజూరు చేసిన రుణాలు రీషెడ్యూల్ చేయడం లో సహాయ సహకారాలు అందించాలని మ్యాంగో పల్ప్ ప్రాసెసింగ్ సంస్థల వారికి బ్యాంకు పరిధిలో స్థానికంగా వున్న మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులకు బ్యాంకు నుండి రుణాలను ఎస్ ఎల్ బి సి ఆదేశాలు మేరకు రీషెడ్యూల్ చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫిరెన్స్ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. రవికుమార్, ఇతర బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## వర్షాకాలంలో ముందు జాగ్రత్తగా మూడు నెలల రేషన్ పంపిణీ ఏర్పాట్లు



**నేటి సాక్షి, బెజ్జంకి:** వర్షాకాలంలో రవాణా సమస్యలు, కుండ పోత వర్షాలు, మరియు ఇతర ఇబ్బందులను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు మాసాలకు చెందిన రేషన్ సన్నబియ్యాన్ని ఒకేసారి లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఈ దిశగా, బుధవారం బెజ్జంకి తహసిల్దార్ కార్యాలయంలో మండలంలోని 23 చౌకధరల దుకాణాల డీలర్లతో తాసిల్దార్ చంద్రశేఖర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడు నెలల రేషన్ బియ్యం నిల్వల సురక్షిత భద్రతకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. బియ్యాన్ని సకాలంలో లబ్ధిదారులకు అందించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రేషన్ పంపిణీ ప్రక్రియలో పారదర్శకత మరియు సమర్థత ఉండేలా అన్ని విధాల సమన్వయం చేసుకోవాలని డీలర్లకు పూర్తి అవగాహన కల్పించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**భూమి పూజ చేసిన ఎంపీ డీకే అరుణమ్మ**



**నేటి సాక్షి నారాయణపేట.మే 28 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో సంత బజార్ చౌరస్తాలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భూమి పూజ చేసారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి స్ఫూర్తిని, ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు హైందవ సోదరులు కులసంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ని కలిసిన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి




**నేటి సాక్షి, నారాయణపేట, మే 28 :** మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారిని బుధవారం కలిసి కోయిలకొండ మండలంకి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు మండలంలోని పలు సమస్యలు వాటి పరిష్కారం గురించి నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో కలిసి చర్చించారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ



**నేటి సాక్షి,వేమనపల్లి/కోటపల్లి :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం నీల్వాయి,కోటపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలతో పాటు వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి సమస్య తెలుసుకొని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బంది వివరాలను సీపీ ఎస్ఐ శ్యామ్ పటేల్,రాజేందర్ ను అడిగి తెలుసుకున్నారు. వీరితో సిఐ సుధాకర్ ఉన్నారు.